**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana సంపుటి:1, సంచిక:217 | volume: 1, Issue:217 | శుక్రవారం 06 మార్చి 2026 పేజీలు : 8 వెల : 3.00


## భారత్ ఫిన్లాండ్ వ్యూహాత్మక భాగస్వామ్యం



**న్యూఢిల్లీ:** భారత ప్రధాని నరేంద్ర మోదీ మరియు ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెక్స్ స్టబ్ న్యూఢిల్లీలో విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో రెండు దేశాల మధ్య సంబంధాలను "డిజిటలీకరణ మరియు స్థిరత్వం కోసం వ్యూహాత్మక భాగస్వామ్యం" స్థాయికి తీసుకెళ్లాలని నాయకులు అంగీకరించారు. దీనిని భారత్–ఫిన్లాండ్ సంబంధాలలో ఒక కీలక మైలురాయిగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాణిజ్యం మరియు పెట్టుబడులు, డిజిటలీకరణ, స్వచ్ఛమైన శక్తి, వలయ ఆర్థిక వ్యవస్థ, అర్ధవాహకాలు, కీలక ఖనిజాలు, విద్య మరియు ఆవిష్కరణ రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించాలని ఇద్దరు నాయకులు నిర్ణయించారు. కృత్రిమ మేధస్సు, ఆరో తరంగ దూరసంప్రేషణ సాంకేతికత, క్వాంటం కంప్యూటింగ్, రవాణా మరియు ప్రజల మధ్య పరస్పర సంబంధాలను బలోపేతం చేయాలని కూడా వారు తెలిపారు. అంతేకాకుండా ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో నిర్మూలించేందుకు కలిసి పనిచేయాలని ఇద్దరు నాయకులు తమ సంకల్పాన్ని మరోసారి వ్యక్తం చేశారు. ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై కూడా అభిప్రాయాలను పంచుకున్నారు. ఇటీవల ముగిసిన భారత్–యూరప్ వాణిజ్య ఒప్పందం ద్వారా ఏర్పడిన అవకాశాలను వినియోగించుకుని వాణిజ్యం, పెట్టుబడులు, ఎగుమతులు, ఉపాధి అవకాశాలు మరియు తయారీ రంగాల్లో భాగస్వామ్యాన్ని విస్తరించాలని నిర్ణయించారు. భారత్‌లో డిజిటల్ మార్పు, నైపుణ్యాభివృద్ధి, వ్యాపార సౌలభ్యం కోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రధాని మోదీ వివరించి, ఫిన్లాండ్ సంస్థలు వాటిలో భాగస్వామ్యం కావాలని ఆహ్వానించారు. రెండు దేశాలు బహుపాక్షిక వేదికలలో కూడా సహకారాన్ని పెంచాలని అంగీకరించాయి.

## ఉప ముఖ్యమంత్రి కుమారుడి వివాహానికి గవర్నర్ హాజరు



**-శంషాబాద్‌లో ఘనంగా వివాహ వేడుక....**
**-నూతన దంపతులకు ఆశీస్సులు....**
**-ప్రముఖుల సందడి...**

**హైదరాబాద్:** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహ వేడుక శంషాబాద్‌లోని జీఎంఆర్ అరేనాలో ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. సూర్య విక్రమాదిత్య, సాక్షి వివాహం కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య జరిగింది. వివాహ వేడుకలో పలువురు రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నూతన దంపతులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. జీవితంలో విజయాలు, శ్రేయస్సు కలగాలని కూడా శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకకు హాజరైన అతిథులు నూతన దంపతులను అభినందించి, వారి కొత్త జీవిత ప్రయాణం ఆనందంగా కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది.

## భారత్ ఫిన్లాండ్ సంబంధాలు మరింత బలోపేతం



**న్యూఢిల్లీ:** ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృత స్థాయిలో చర్చలు జరిగాయి. భారత్ ఫిన్లాండ్‌ను విశ్వసనీయమైన, విలువైన భాగస్వామిగా భావిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. రెండు దేశాల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాలు ఇటీవల కాలంలో మరింత బలపడుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆవిష్కరణలు, స్వచ్ఛ సాంకేతికతలు, విద్య, ఆర్థిక రంగాలు మరియు వాణిజ్య సహకారం వంటి కీలక అంశాలపై నాయకులు అభిప్రాయాలను పంచుకున్నారు. భారత్ మరియు ఫిన్లాండ్ మధ్య సంబంధాలు ప్రస్తుతం సాంకేతికత ఆధారిత భాగస్వామ్యంగా అభివృద్ధి చెందుతున్నాయని రాష్ట్రపతి తెలిపారు. పరిశోధన, విజ్ఞాన సాంకేతిక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించడానికి ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయని ఆమె చెప్పారు. ప్రత్యేకంగా డిజిటల్ మార్పు, పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ శక్తి మరియు నూతన సాంకేతిక రంగాల్లో రెండు దేశాల మధ్య ఉన్న అవకాశాలను నాయకులు చర్చించారు. విద్యా రంగంలో విద్యార్థుల మార్పిడి, పరిశోధన సహకారం, నూతన ఆవిష్కరణల ప్రోత్సాహం వంటి అంశాలపై కూడా పరస్పర అవగాహన పెంచుకోవాలని నిర్ణయించారు. ఈ సహకారం రెండు దేశాల అభివృద్ధికి దోహదపడుతుందని భావించారు. రెండు దేశాలు అంతర్జాతీయ వేదికలపై కూడా కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రపంచ స్థాయిలో శాంతి, అభివృద్ధి మరియు స్థిరత్వాన్ని పెంపొందించే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని వారు తెలిపారు. భారత్–ఫిన్లాండ్ మధ్య కొనసాగుతున్న సాన్నిహిత్యం భవిష్యత్తులో మరింత బలపడుతుందని ఈ భేటీ సందర్భంగా విశ్వాసం వ్యక్తమైంది.






## ఇండో మయన్మార్ సరిహద్దులో భారీ మాదక ద్రవ్యాల స్వాధీనం



**డెస్క్ :** ఇండో మయన్మార్ సరిహద్దు ప్రాంతంలో భారీగా మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. మాదక ద్రవ్యాల నియంత్రణ విభాగం మరియు మిజోరం ఎక్సైజ్, నార్కోటిక్స్ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన మూడు వేర్వేరు ఆపరేషన్లలో ఈ పట్టివేత జరిగింది. ఈ ఆపరేషన్లలో సుమారు 36.434 కిలోల మెతాంఫెటమిన్ మరియు 905 గ్రాముల హెరాయిన్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మాదక ద్రవ్యాల విలువ సుమారు రూ.31 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కేసులో మయన్మార్‌కు చెందిన వ్యక్తితో పాటు మొత్తం నలుగురిని అధికారులు అరెస్టు చేశారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై అధికారులు మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే మానస్ సహాయ కేంద్రానికి తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## గల్ఫ్‌లో అమెరికా ట్యాంకర్‌పై దాడి



**డెస్క్:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ ఉద్రిక్తతల మధ్య గల్ఫ్ ప్రాంతంలో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. హిందూ మహాసముద్రంలో ఇరాన్‌కు చెందిన యుద్ధనౌకపై దాడి జరిగిన కొన్ని గంటల తర్వాత ఉత్తర పర్షియన్ గల్ఫ్‌లో అమెరికాకు చెందిన ట్యాంకర్‌పై ఇరాన్ దాడి చేసినట్లు సమాచారం వెలువడింది. ఈ విషయాన్ని అంతర్జాతీయ వార్తా సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. అమెరికా ట్యాంకర్ మంటల్లో చిక్కుకున్నట్లు ఇరాన్‌కు చెందిన మీడియా సంస్థలు పేర్కొన్నాయి. శ్రీలంక తీర ప్రాంతంలో ఇరాన్ యుద్ధనౌక ఐరిస్ దేనాపై జరిగిన దాడికి అమెరికా తప్పకుండా మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఇరాన్ విదేశాంగ మంత్రి హెచ్చరించిన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హంగా మారింది. ఇరాన్ యుద్ధనౌకపై జరిగిన దాడి తర్వాత ప్రాంతీయ పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి. ఇక మరోవైపు అమెరికా, ఇజ్రాయెల్ మరియు ఇరాన్ మధ్య తీవ్ర స్థాయిలో యుద్ధ పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిని మూసివేస్తున్నామని ఇరాన్ ప్రకటించింది. అక్కడి నుంచి ప్రయాణించే నౌకలను పేల్చివేస్తామని కూడా హెచ్చరించింది. దీంతో అంతర్జాతీయ వాణిజ్య మార్గాలపై ఆందోళనలు పెరిగాయి. శ్రీలంక సమీపంలో ఇరాన్‌కు చెందిన ఐరిస్ దేనా యుద్ధనౌకపై అమెరికా దాడి చేసి ముంచివేసినట్లు సమాచారం వచ్చింది. దీనికి ప్రతీకారంగా గల్ఫ్ ప్రాంతంలో అమెరికాకు చెందిన ట్యాంకర్‌పై ఇరాన్ దాడి చేసినట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. తమ యుద్ధనౌక మునిగిన ఇరవై నాలుగు గంటల వ్యవధిలోనే ఈ ప్రతీకార దాడి జరిగినట్లు సమాచారం. దీంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి.

# వాణినికేతన్ హై స్కూల్లో వీడ్కోలు హంగామా..

**-పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షల మధ్య కార్యక్రమం...**



**ఇల్లంతకుంట,మార్చి 05 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు హంగామా కొనసాగింది. పాఠశాల ఆవరణలో గురువారం జరిగిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు అంటే భయాన్ని విడిచి పెట్టాలన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకున్న విద్యార్థులు ఉత్తములుగా నిలుస్తారని పేర్కొన్నారు. 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు చెప్పడం మంచి సంప్రదాయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షల ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్, రాజు, సంతోష్, తిరుపతి, రాజు, శోభ, సుమంగళి, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, కళ్యాణి, షమీమా, రేణుక, జలజ, శాంత, పద్మ, మౌనిక, రేణుక, స్వాతి, సునీతల తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

# గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేసిన సర్పంచ్ నాగరాజు...




**చిన్న శంకరంపేట మార్చి 5( మన వార్త ప్రతినిధి)** క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర ధారుడ్యానికి ఎంతో ఉపయోగపడతాయని సూరారం గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు అన్నారు, చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన కబడ్డీ క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు స్థానిక సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు, ఈ క్రీడలను మొదటి బహుమతి సూరారం సుప్రీం స్క్వాడ్ కెప్టెన్ రానబోయిన ప్రభు టీం కు రాగా ద్వితీయ బహుమతి కేఎన్ఆర్ కింగ్స్ గెలుపొందడంతో కెప్టెన్ కొరివి నాగరాజు టీం బహుమతులు అందుకున్నారు, ఈ సందర్భంగా సర్పంచ్ చిలుక నాగరాజు మాట్లాడుతూ క్రీడలు స్నేహ సంబంధాలు పెంపొందించుకోవడానికి యువత చెడు మార్గానికి వెళ్లకుండా సన్మార్గంలో నడిచేందుకు ఎంతో ఉపయోగపడతాయని అంతేకాకుండా మానసిక ఉల్లాసానికి శరీర దారుడ్యానికి క్రీడలు చాలా అవసరమని ఆయన అన్నారు, చెడు వ్యసనాలకు బానిసలు కాకూడదని క్రీడల పట్ల మొగ్గు చూపాలని యువత గ్రామాలలో గ్రామ అభివృద్ధి కోసం ముందుకు సాగాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు తో పాటు ఉపసర్పంచ్ మల్లేష్ పాలకవర్గ సభ్యులు, స్థానిక నాయకులు చంద్రయ్య, దుర్గ పతి, సురేష్, ప్రభాకర్, యాదగిరి, బిక్షపతి, తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు

# రాజ్యసభ కాంగ్రెస్ అభ్యర్థులు సింఘ్వీ,నరేందర్ రెడ్డిలకు కవ్వంపల్లి అభినందనలు




**శంకరపట్నం:మార్చి05(మనవార్త ప్రతినిధి)** తెలంగాణ నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ అభ్యర్థులుగా ఖరారైన సిట్టింగ్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డిని టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులు,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. అంతే కాకుండా గురువారం వారు హైదరాబాదులో నామినేషన్లు దాఖలు చేయగా,ఈ కార్యక్రమంలోనూ రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రముఖులతో కలిసి డాక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఒక వ్యక్తి అరెస్ట్, ట్రాకర్ సీజ్,రిమాండ్ కు తరలింపు



**ఎల్లారెడ్డిపేట మార్చి: 05 (మానవార్త ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని పోలీస్ తనిఖీలో భాగంగా ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఆలకుంట రాజు, తండ్రి రాములు, వయసు 41 సంవత్సరాలు, కులం వడ్డెర గ్రామం తిమ్మాపూర్ అను నతని చేయగా ట్రాకర్ ను ఈ రోజున పట్టుకొని ఎల్లారెడ్డిపేట ఎస్సై కే,రాహుల్ రెడ్డి,కేసు నమోదు చేసి, అట్టి ట్రాక్టర్ డ్రైవర్ అయిన ఆలకుంట రాజు ను అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు, హాజరుపరచగా మేజిస్ట్రేట్ 14 రోజు,ల జ్యూడిషల్ రిమాండ్కు పంపనైనది. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కే రాహుల్ రెడ్డి హెచ్చరించినారు

# దళిత ఉద్యోగిపై జరిగిన దాడిపై బిసి, ఎస్సి, ఎస్టీ జేఏసీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు




**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) మార్చి 5** దర్పల్లి మండలంలోని హోన్నజీపేట గ్రామములో దళితుదైనా ఓ ప్రభుత్వ ఉద్యోగిపై అగ్రకులస్థుడైన జీవన్ రెడ్డి, వారి కులస్థులు చేసిన దాడిని నిరసిస్తూ గురువారం రాష్ట్ర బిసి, ఎస్సి, ఎస్టీ జేఏసీ తరపున దర్పల్లి సిఐ భిక్షపతి, ఎస్ఐ సామ శ్రీనివాస్ లకు వినతి పత్రము అందించారు. ఈనెల 2వ తేదీన బాధితుడు పాఠశాల ఊధ్యాయుడు గద్దల నరేందర్ తన విధులు ముగించుకొని ఇంటికి ప్రయాణం చేస్తుండగా మార్గ మధ్యలో హోన్నజీపేట గ్రామస్థుడైనా జీవన్ రెడ్డి కు అనుకోకుండా ప్రమాదవషత్తు చిన్నపాటి ప్రమాదం జరిగింది. దింతో జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులు తీవ్రంగా కొట్టి పరుశపదజాలం వాడుతున్న ఇష్టం వచ్చినట్లు చితకబాధడంతో, బాధితుడు అదే రోజు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికి పోలీసులు ఇప్పటికి నాల్గు రోజులు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని రాష్ట్ర నాయకులు ఆగ్రహం వెక్తం చేశారు. దింతో నేటి రోజు పోలీసు అధికారులకు తాము మెమోరాండం అందించడం జరిగిందని అన్నారు. బాధితునిపై చెయ్యి చేసుకున్న వెక్తులపై అట్రాసిటీ, కేసు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు. చిన్నపాటి ప్రమాదమనే సాకుతో అగ్రకులస్థులకు కాపాడే ప్రయత్నం పోలీసులు చేస్తే జిల్లా వ్యాప్తంగా తమ ఆందోళన తీవ్రం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ , ాాజ, ాా– జేఏసీ రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్,జిల్లా జేఏసీ ఇంచార్జ్ మహిపాల్,జిల్లా జేఏసీ నాయకులు బాలయ్య ముదిరాజ్,సుభాష్,మురళి, ఉమేష్, ధర్పల్లి మండల అధ్యక్షులు మహిపాల్ గారు,ముఖ్య నాయకులు,ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో అక్రమ నిర్మాణం వివాదం: డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మార్చ్ 5 మన వార్త :**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) పరిధిలోని అల్వాల్ సర్కిల్‌లో అక్రమ నిర్మాణానికి సంబంధించిన వివాదం వెలుగులోకి వచ్చింది. పక్కింటి యజమాని తన స్థలంలోకి అక్రమంగా చొరబడి నిర్మాణం చేపడుతున్నారని ఆరోపిస్తూ ఒక బాధితుడు జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, తాను అల్వాల్ పరిధిలోని మచ్చబొల్లారం ప్రాంతంలో బాలాజీ రైస్ మిల్ సమీపంలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. తన ఇంటికి ఆనుకుని ఉన్న స్థల యజమాని జిహెచ్ఎంసి అనుమతులకు విరుద్ధంగా భవన నిర్మాణం చేపడుతూ, తన స్థలంలోకి కావాలనే ఆక్రమణకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండా, నిర్మాణానికి స్టిల్ట్ ఫ్లోర్ వరకు మాత్రమే అనుమతి తీసుకున్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ స్థలాన్ని కమర్షియల్ షాపులుగా మార్చి షట్టర్లు ఏర్పాటు చేస్తున్నారని బాధితుడు పేర్కొన్నారు. జిహెచ్ఎంసి నిబంధనల ప్రకారం రోడ్డుకు వదలాల్సిన సెట్‌బ్యాక్‌ను కూడా పాటించకుండా నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. ఈ ఘటనపై స్థానిక కాలనీవాసులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నివాస ప్రాంతాల్లో అనుమతి లేకుండా నిర్మాణాలు, ఇతరుల స్థలాల్లోకి ఆక్రమణలు పెరుగుతున్నాయని వారు అంటున్నారు. జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు కేవలం నోటీసులు జారీ చేయడానికే పరిమితమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలాంటి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నిర్మాణాన్ని నిలిపివేసి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నివాస ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలను అరికట్టడంలో జిహెచ్ఎంసి అధికారులు మరింత కఠినంగా వ్యవహరించాలని వారు కోరుతున్నారు.

# గొల్లపల్లిమాజీ ఉపసర్పంచ్ పెంజర్ల దేవయ్య వారి యొక్క తండ్రి క్రీస్తు శేషులు పెంజర్ల రామయ్య

## జ్ఞాపకార్థంగా డప్పు కలబృందానికి 12 డప్పులు,గజ్జలు, డ్రెస్సులు పాన్సర్




**ఎల్లారెడ్డిపేట మార్చి 05 (మన వార్తా ప్రతినిధి )** రాచర్ల గొల్ల పెల్లి గ్రామంలోని మాజీ ఉపసర్పంచ్ బంజర దేవయ్య వారి తండ్రి జ్ఞాపకార్థం సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం, వారికి, డబ్బులు మరియు గజ్జలు డ్రెస్సులు అందజేయడం జరిగినది,వారి యొక్క మంచితనమునకు మీకు తోడు ఎల్లవేళలా ఉంటామని హామీ ఇచ్చిన దేవయ్యకు మా డప్పు కలబృందంచే కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీ రిటైర్డ్ ఆర్మీ జవాన్ మహాదేవ్ ఏటి కార్యక్రమంలో పాల్గొన్నారు, డప్పు కలబృందం అందే సామేలు, అందే ప్రశాంత్, అందేకిషన్, మార్వాడి సతీష్, యుగంధర్, రాజకుమార్, విక్రమ్ అనిల్, మధు,నాంచాల కిషన్,అంజయ్య, దేవయ్యగారి కుటుంబానికి డప్పు కలబృందంశే కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా జై భీములు అంటూ తెలపడం జరిగింది. జై భీమ్.

# విప్లవపంథా కోసం చివరిదాకా పోరాడిన విప్లవయోధుడు కామ్రేడ్ రాయల రవన్న




**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) మార్చి 5** భారత దేశంలో దేశ పరిస్థితులకు అనుకూలంగా సరి అయినా పంథా, విప్లవపంథా కోసం చివరిదాకా పోరాడిన విప్లవయోధుడు కామ్రేడ్ రాయల రవన్న అని,కామ్రేడ్ రవన్న స్ఫూర్తితో బలమైన విప్లవోధ్యమాలను నిర్మిద్దాంఅని సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి ప్రభాకర్ పిలుపును ఇచ్చారు. గురువారం నాడు సిపిఐ ( ఎం ఎల్ )మాస్ లైన్( ప్రజా పంథా) రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ నాయకుడిగా సుదీర్ఘకాలంగా రహస్యంగా పని చేసి మృతి చెందిన అమరుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవి) అన్న వర్ధంతి సభ పోస్టర్స్ సిరికొండ మండలం లోని గడ్కోల్ గ్రామంలో ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా .సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ రాయల రవన్న 40 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపి భారత దేశ భౌతిక పరిస్థితులకు అనుగుణంగా విప్లవపంథా ఉండాలని విప్లవకారులు ఐక్యంగా పనిచేయాలని తన చివరిదాకా ఊపిరి ఉన్నంతకాలం విప్లవోధ్యమ నాయకుడిగా పని చేశారన్నారు. భారత దేశ సమకాలిన పరిస్థితులకు అనుగుణంగా ప్రజాపంథా లైన్ ను మరింతగా బలపరచుకొని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కామ్రేడ్ రాయల గారి స్ఫూర్తితో మరింత ఉత్తేజంతో విప్లవోధ్యమాలను మరింతగా ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. పిడివాద తదితర ధోరణులను ఎదుర్కొని బలమైన ప్రజా ఉద్యమ నిర్మాణానికి విప్లవ సైనికులంతా పూనుకోవాలని పిలుపునిచ్చారు. విప్లవోధ్యమ నిర్మాత, ఆదర్శ కమ్యూనిస్టు అమరుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్నల పదో వర్ధంతి సభను ఈ నెల 10వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్నది ఈ సభకు విప్లవ శ్రేణులంతా అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ ( ఎం ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ, నిజామాబాద్ రూరల్ జిల్లా నాయకులు ఆర్ రమేష్ , డివిజన్ నాయకులు ఆర్ దామోదర్, బి బాబన్న, బి కిశోర్, ఏ అనిస్, ఎం సాయిరెడ్డి,మండల నాయకులు ఎం లింబాద్రి, ఎం నారగౌడ్, ఇ రమేష్, జె బాల్ రెడ్డి, పి రమ, ఆర్ పుష్పలత, స్వప్న, ఎస్ కిశోర్, ఎల్ నరేష్, కె ఆశిస్, ఎస్ ఆశన్న, టీ పోషన్న తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం కుమారుని వివాహ వేడుకలు లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్.కె సాబేర బేగం గౌస్ బాయ్



**ఎల్లారెడ్డిపేట మార్చి: 05 (మన వార్తా ప్రతినిధి)** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కె సాబేర బేగం గౌస్,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కుమారుడి వివాహం హైదరాబాదు లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరుపుతున్నారు ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సాబేర బేగం గౌస్,పాల్గొని నూతన వధూవరులను నిండు నూరేళ్ల పిల్లాపాపలతో చల్లగా ఉండాలంటూ నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# మచ్చ బొల్లారం రాయల్ ఎన్‌క్లేవ్‌లో సీసీ రోడ్డు పనుల ప్రారంభం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,మార్చి 5 మన వార్త** :అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ రాయల్ ఎన్‌క్లేవ్ కాలనీ రోడ్ నంబర్8లో 12.8 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కాలనీవాసులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై పనుల ప్రారంభానికి మద్దతు తెలిపారు. రాయల్ ఎన్‌క్లేవ్ కాలనీలో చాలా కాలంగా రోడ్డు దెబ్బతిన్న పరిస్థితుల్లో ఉండటంతో వర్షాకాలంలో మట్టి, గుంతల కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు రాకపోకలు సాగించడం కష్టంగా మారిందని కాలనీవాసులు తెలిపారు. ఈ నేపథ్యంలో కాలనీ ప్రజలు పలుమార్లు సమస్యను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లగా, సమస్యను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ వెంటనే స్పందించి సీసీ రోడ్డు పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడం తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంతో కాలనీలో వాహనాల రాకపోకలు సులభతరం కావడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు కూడా తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ కాలనీల అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. రోడ్లు, డ్రైనేజ్, తాగునీటి వంటి సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతాయని ఆయన అన్నారు. మరింతగా మాట్లాడుతూ అల్వాల్ సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, రాబోయే రోజుల్లో మరిన్ని సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తాను కట్టుబడి ఉన్నానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక యువకులు, కాలనీ పెద్దలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు.

# ఎంఈఎస్ హౌసింగ్ కాలనీ అక్రమ నిర్మాణం పై కఠిన చర్యలు – అక్రమ నిర్మాణానికి చెక్

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, మార్చ్ 5 మన వార్త :**అల్వాల్ సర్కిల్ పరిధిలో మరోసారి అక్రమ నిర్మాణాల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. మచ్చ బొల్లారం 133 డివిజన్ లోని ఎం.ఈ.ఎస్ హౌసింగ్ కాలనీలో రహదారి ఆక్రమణకు సంబంధించిన వివాదం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదు ద్వారా బయటపడింది. అనంతరం అధికారులు చేపట్టిన విచారణలో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి లేఅవుట్ మ్యాప్‌ను మార్పులు చేసినట్లు బయటపడింది. ఈ ఘటనలో సంబంధిత వ్యక్తి 30 అడుగుల రహదారి భాగాన్ని ప్లాట్‌లో భాగంగా చూపిస్తూ భవన నిర్మాణానికి అనుమతి పొందినట్లు తేలింది. కాలనీలోని ప్లాట్ నంబర్ 10 మరియు 11ల మధ్య ఉన్న 30 అడుగుల వెడల్పు గల రహదారి భాగాన్ని ఆక్రమిస్తూ భవన నిర్మాణానికి అనుమతి పొందినట్లు స్థానికులు ఆరోపించారు. ఈ విషయాన్ని ఎం.ఈ.ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. కాలనీలోని పార్క్ స్థలం మరియు రహదారి మార్జిన్‌ను ఆక్రమించి నిర్మాణానికి అనుమతి పొందారని వారు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. పాత రికార్డులు, సర్వే పత్రాలు, లేఅవుట్ మ్యాపులు మరియు రహదారి మ్యాప్‌లను పరిశీలించిన అనంతరం అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. సర్వే నంబర్ 163 పార్ట్‌లోని ప్లాట్ నంబర్ 10 ఉత్తర భాగంలో సుమారు 130 చదరపు గజాల స్థలం 30 అడుగుల వెడల్పు గల రహదారి పరిధిలోకి వస్తుందని అధికారులు నిర్ధారించారు. అదే విధంగా సెక్షన్ 450 కింద సంబంధిత యజమానికి షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశారు. తన భూమి రహదారి పరిధిలోకి రాదని యజమాని వాదించినప్పటికీ తగిన ఆధారాలు సమర్పించలేకపోవడంతో అధికారులు ఆ వివరణలను తిరస్కరించారు. పూర్తి స్థాయి విచారణ అనంతరం బిల్డింగ్ అనుమతులను రద్దు చేస్తూ తుది ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం ఉదయం అల్వాల్ జిహెచ్ఎంసి అధికారులు చర్యలు చేపట్టి రహదారి స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. దీంతో ఎం.ఈ.ఎస్ హౌసింగ్ కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. “మా రహదారి మాకు తిరిగి దక్కింది” అంటూ కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా చేసిన ఫిర్యాదు ఫలితంగా సమస్య పరిష్కారమైందని స్థానికులు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను అధికారులకు తెలియజేస్తే స్పందన వస్తుందనే నమ్మకం పెరిగిందని వారు తెలిపారు. అల్వాల్‌లో జరిగిన ఈ ఘటన అక్రమ నిర్మాణాలపై కీలక మలుపుగా భావిస్తున్నారు. ప్రజా రహదారులు, పార్కులు వంటి ప్రభుత్వ స్థలాలను ఆక్రమించే ప్రయత్నాలు ఎవరైనా చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సంఘటన మరోసారి స్పష్టం చేసింది.

## దశాబ్దాల నిరీక్షణకు తెర- మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గ్రామస్థులు




**ములుగు జిల్లా మార్చి 5 మన వార్త ప్రతినిధి** ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రహదారి నిర్మాణం కల సాకారం కావడంతో ములుగు నియోజకవర్గ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. తమ కష్టాలను గుర్తించి, యుద్ధప్రాతిపదికన నిధులు మంజూరు చేయించి రోడ్డు పనులు ప్రారంభించేలా కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పై గ్రామస్థులు తమ అభిమానాన్ని చాటుకున్నారు.తీరిన ఏళ్ల నాటి కల స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి సరైన రహదారి సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్న మారుమూల గ్రామాలకు, అటవీ ప్రాంత నివాసాలకు ఈ కొత్త రహదారి ప్రాణవాయువులా మారింది.పాలాభిషేకంమంత్రి సీతక్క చొరవను అభినందిస్తూ, కామరాం కర్నగండి గ్రామస్థులు మరియు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమె చిత్రపటానికి క్షీరాభిషేకం (పాలాభిషేకం) చేశారు.ప్రజల హర్షం: "గత పాలకులు హామీలకే పరిమితమయ్యారని, కానీ సీతక్క మాట ఇస్తే తప్పకుండా చేస్తారని ఈ రహదారి నిర్మాణంతో నిరూపితమైందని" స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.అభివృద్ధి బాటలో కొత్తగూడ వానాకాలంలో బురదమయంగా మారి, అత్యవసర సమయాల్లో అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి ఉన్న ఈ ప్రాంతంలో, ఇప్పుడు బి.టి. (BT) రోడ్డు నిర్మాణం చేపట్టడం వల్ల రవాణా వ్యవస్థ మెరుగుపడనుంది. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తమ నాయకురాలు సీతక్కకు గ్రామస్థులు జైకొట్టారు.

## రెండు రోజుల్లో ఇసుక ప్రారంభం కాకపోతే గొల్లపల్లి బస్టాండ్ లో ధర్నా చేస్తాం: సర్పంచ్ కొండా రమేష్ గౌడ్




**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట** మండల పరిసర ప్రాంత గ్రామాలలోని సర్పంచుల మాట పట్టించుకోని అధికారులు ఆగిన ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ భవనాలు, ప్రైవేటు ఇండ్లు అధిక ధరలకు అమ్ముకుంటున్న ఇసుకసూరులు.రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలంలో సుమారు నెలరోజులుగా ఇసుక పర్మిషన్ల లేక, ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ భవనాలు, ప్రైవేట్ ఇండ్లు నిలిచిపోయాయని గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ మాట్లాడుతూ... గత నెల రోజులుగా మండలంలో ఇసుక రావడంలేదని ఇసుక లేక ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,కాంట్రాక్టర్లు, ప్రైవేటు ఇండ్ల యజమానులు లబోదిబోమంటున్నారని తెలిపారు, కొండ రమేష్ గౌడ్ పలుమార్లు మండల తాసిల్దార్ కు విన్నవించిన రేపు, మాపు అంటూ కాలం గడుపుతున్నారని, అనేకమంది డిడిలు పెండింగ్లో ఉన్నాయని, బొప్పాపూర్ హైస్కూలు సందర్శనకు వచ్చిన కలెక్టర్కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తెలిపారు, రెండు రోజులలో ఇసుకకు పర్మిషన్ ఇవ్వకపోతే గొల్లపల్లి బస్టాండ్ ఆవరణలోని గ్రామస్తులతో, నాయకులతో కలిసి ధర్నా చేస్తామని పిలుపునిచ్చారు,ఇసుక సూరులు గొల్లపెల్లి కి 2,000 వేలకు ఇసుకను గతంలో విక్రయించగా, అధికారుల అండదండలతో 3000,రూపాయల నుంచి 4000, రూపాయలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, అధికారులు గ్రామానికి స్కేల్ రూపకంగా ఇసుకను అమ్మేలా చర్యలు తీసుకోవాలని అధిక ధరలకు ఇసుకను విక్రయిస్తే ధర్నాకు పూనుకుంటామని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట...

**-విద్యార్థులు విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి...**
**-విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ అనురాగ్ జయంతి....**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 05** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని , విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.గురువారం రోజు ఆలేరు మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ని కలెక్టర్ సందర్శించారు.స్కూల్ లో ఎంతమంది విద్యార్థులు చదువు తున్నారని , ఇంటర్మీడియట్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని సంబంధిత ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసు కున్నారు. ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారని , అందరూ ఇక్కడే ఉంటారా లేక వెళ్లి వస్తున్నారా..అని అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు మెనూ ప్రకారం ఆహారం వండడం జరిగిందా అని పరిశీలించారు. రోజు మెనూ ప్రకారం భోజనం రుచిగా పెడుతున్నార అని విద్యార్థులని అడిగి తెలుసు కున్నారు. మధ్యాహ్నన భోజనాన్ని కలెక్టర్ రుచి చూసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. స్టోర్ రూమ్ లో ఉన్న బియ్యం , కూరగాయలు , వంట సరుకులను పరిశీలించారు. కూరగాయలు , గుడ్లు ఫ్రెష్ గా ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఆర్వో వాటర్ ఫిల్టర్ ను వాటర్ యొక్క క్వాలిటీని రెగ్యులర్ గా చెక్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటమ్మ , ఉపాధ్యాయులు , సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవం



**-కౌన్సిలర్లు, ప్రముఖులు, పత్రిక విలేకరులకు సన్మాన కార్యక్రమం....**
**-రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి లియేల్ల పోశెట్టి ఆత్మీయ సత్కారం...**

**వేములవాడ మార్చి 05 (మన వార్త )** వేములవాడలో సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖులు మరియు పత్రిక విలేకరులను ట్రస్ట్ సభ్యులు శాలువాలు కప్పి స్మారక చిహ్నాలతో ఘనంగా సత్కరించారు.సమాజ సేవే లక్ష్యంగా ట్రస్ట్ పనిచేస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. గత ఏడాది కాలంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టామని, భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యేల్ల పోశెట్టి,వేములవాడ కౌన్సిలర్లు ఇప్పపూల అజయ్, తోట రాజు తో పాటు ట్రస్టు నిర్వాహకులు పిల్లి బాబూరావు, ఎద్దండి రాజు, దూలం భూమేష్ గౌడ్, బోడిగే రాజు, వేముల సతీష్, నందగిరి సత్యం, వాసల హరిప్రసాద్ , గొట్టే నవీన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ట్రస్ట్ సభ్యులు, స్థానిక ప్రముఖులు, పత్రిక విలేకరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు సత్యశోధక్ విద్యార్థులు ఎంపిక



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త ) మార్చి 5** మహబూబాబాద్ పట్టణ క్రీడామైదానంలో ఈ నెల 7నుండి 9 వరకు (శనివారం నుండి సోమవారం )స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (SGF) ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ (అండర్ 14) సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు ఎ. అజయ్ మరియు బి. వర్షిత్ ఎంపిక అయ్యారని తెలుపుటకు సంతోషిస్తున్నాము.గత నెల తొర్లికొండలో జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎ. అజయ్ మరియు బి. వర్షిత్ లను పాఠశాలలో గురువారం ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అభినందించడమైనది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పైన ఆసక్తిని పెంచుకోవాలని, నిరంతర అబ్యాసం వలన నైపుణ్యాలు మెరుగుపడతాయాన్నారు. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, లింగం, సాహెబ్ రావ్ మరియు వ్యాయమ ఉపాధ్యాయులు అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిమ్మల బాబు నూతనంగా ఏర్పాటు చేసిన కిరణం షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగన్న



**ఎల్లారెడ్డిపేట మార్చి:05 (మన వార్తా ప్రతినిధి)** సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగన్న, మరియు మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్ రావు, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి,దుమాల సర్పంచ్ శరవింద్, మాజీ సర్పంచ్ నర్సింహా రెడ్డి, ఎల్లారెడ్డిపేట ఉప సర్పంచ్ బందారపు బాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పందిర్ల పర్శరాములు గౌడ్, బట్టు రాజు, గోపాల్, రవీందర్రెడ్డి, బాలు, ఇట్టి కార్యక్రమంలో పాల్గొని దుమాల గ్రామానికి చెందిన నిమ్మ బాబు ముదిరాజ్ కిరణం షాపును రిబ్బన్ కట్ చేసి ఓపెనింగ్ చేసిన టిఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగన్న, ఇట్టి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో గ్రామంలో వార్డులలో ఇల్లు మరమ్మత్తులు చేసుకోవాలని పలు సూచనలు



**-సిరికొండ మండల్ సర్పంచ్ మల్లెల సాయి చరణ్....**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) మార్చి 5** సిరికొండ మండల కేంద్రంలో సిరికొండ సర్పంచ్ మల్లెల సాయిచరణ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో గ్రామంలో వార్డులలో (సందర్శన ) తిరుగుతూ ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న శిధిలావస్థలో ఉన్న ఇండ్లు మరమ్మత్తులు చేసుకోవాలని లేనియెడల వాడిని తొలగించి శుభ్రంగా చేసుకోవాలని ప్రమాదకరంగా ఉన్న పాత బావిలు వెంటనే పూడ్చుకోవాలని వాటి యజమానులకు తెలియజేస్తూ నోటీసులు ఇస్తూ మునుముందు వర్షాకాలంలో నీరు నిలవకుండా కాళీ ప్లాట్లలో శుభ్రం చేసి బరంతులు( మట్టి) పోసుకోవాలని నోటీసులు ఇస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ఉండకూడదని వారికి సూచనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గ్రామ శోభన్ వార్డు సభ్యులు కనగందుల మురళి,ఎరుకల భదంపురం నరసయ్య, అల్లిపురం శంకర్, గ్రామ కార్యదర్శి,కారోబార్, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కమిషన్‌పై వివాదం...



**-పదేళ్ల లెక్కలు చెప్పాలంటూ రైతుల ఆగ్రహం....**
**-ముగ్గురు సీఏలను నిలదీసిన రైతులు ....**

**ఎల్లారెడ్డిపేట మార్చి: 05(మన వార్తా ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలోని ఈరోజు సభలో వరి ధాన్యం కొనుగోలు కమిషన్ డబ్బుల పై వివాదం నెలకొంది. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీలో రైతులు మరియు మహిళా సంఘాల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది.గ్రామంలో గత పదేళ్లుగా వరి ధాన్యం కొనుగోలు సమయంలో రైతుల వరి ధాన్యం అమ్మగా కమిషన్ పేరుతో వచ్చిన డబ్బులపై స్పష్టమైన లెక్కలు చెప్పాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించగా, రైతులు మహిళా సంఘాల సీఏ లను నిలదీశారు.పదేళ్లుగా రైతుల నుంచి కమిషన్ డబ్బులు ఎంత వచ్చాయి, ఆ డబ్బులు ఎక్కడ వినియోగించారో పూర్తి వివరాలు గ్రామ ప్రజలకు తెలియజేయాలని రైతులు కోరుతున్నారు. లెక్కలు చెప్పకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇదే సమయంలో మహిళా సంఘాల సభ్యులు కూడా తమ వాదనను వినిపించడంతో సమావేశం వేడెక్కింది. కొంతసేపు రైతులు, మహిళా సంఘాల సభ్యుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది.ఈ వివాదంపై ఉన్నతాధికారులు స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని, పదేళ్ల లెక్కలను బహిర్గతం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో కమిషన్ డబ్బుల వ్యవహారం పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా నన్న గ్రామస్తులు మరియు గ్రామ సర్పంచ్ మేడిశెట్టి పద్మ, గ్రామంలో రైతులకు సంబంధించిన వడ్ల అమ్మకం ద్వారా వచ్చిన కమిషన్ లెక్కల విషయం తేలడం లేదని ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని మేడిశెట్టి పద్మ తెలిపారు

# సాధ్యమైనంత త్వరగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి



**-గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలి...**
**-కలెక్టర్ గరిమ అగ్రవాల్....**
**-సిరిసిల్లలో పలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన....**

**ఎల్లారెడ్డి పేట మార్చి 05 : (మన వార్తా ప్రతినిధి)** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సాధ్యమైనంత త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నాలుగో వార్డులో ఎలిగేటి రూపిక, కొండబత్తిని పందరి, కొయ్యాడ మానస ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటుండగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు మొదలు పెట్టారో ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, త్వరితగతిన ఇళ్లు పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని సూచించారు. హౌసింగ్. మున్సిపల్ అధికారులు ఇండ్ల నిర్మాణాల ఫోటోలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ సాజిద్, తహసీల్దార్ మహేష్ కుమార్,హౌమున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రంలో కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, కనీస వసతుల కల్పనను పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. పరిశీలనలో తహసీల్దార్ మహేష్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు

## టీబీ నిర్మూలన కార్యక్రమంపై నీతి ఆయోగ్ కాన్సల్టెంట్ ఉమాంగ్ కాటోచ్ ప్రశంసలు



**-ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎక్స్‌రేతో టీబీ పరీక్షలు ..**
**- పర్ణశాల ఆసుపత్రి డాక్టర్ రేణుక...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం రూరల్. మార్చి 5.( మన వార్త ప్రతినిధి ).** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పర్నశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్న నల్లబల్లి గ్రామంలో టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం అవగాహన మరియు వైద్య పరీక్షల క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించారు. గ్రామస్థులకు క్షయవ్యాధి (టీబీ) లక్షణాలు, వ్యాప్తి విధానం, నిర్ధారణ పరీక్షలు మరియు నివారణ చర్యలపై వైద్య అధికారులు విపులంగా అవగాహన కల్పించారు.జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి డాక్టర్ పుల్లారెడ్డి మాట్లాడుతూ, క్షయవ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సమయానికి గుర్తించి చికిత్స తీసుకుంటే టీబీ పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. అలాగే ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న చికిత్స, పోషకాహార సహాయం వంటి సదుపాయాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.పర్నశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేణుకా రెడ్డి మాట్లాడుతూ అంటు వ్యాధులపై ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లల్లో వచ్చే వ్యాధుల గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఆధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అనుసంధానం చేసిన ఎక్స్‌రే యంత్రం ద్వారా క్షయ అనుమానితులు పరీక్షలు చేయించుకోవడం వల్ల వ్యాధిని త్వరగా గుర్తించవచ్చని చెప్పారు.కేంద్ర ప్రభుత్వానికి చెందిన నీతి ఆయోగ్ కన్సల్టెంట్ ఉమాంగ్ కాటోచ్ ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. క్యాంప్‌లో నిర్వహించిన పరీక్షలు, అవగాహన కార్యక్రమాలను పరిశీలించి జిల్లా స్థాయిలో జరుగుతున్న క్షయ నిర్మూలన చర్యలను గురించి వివరాలు తెలుసుకున్నారు. జిల్లాలో టీబీ నిర్మూలన కార్యక్రమం సమర్థవంతంగా అమలు అవుతుండటాన్ని అభినందించారు. ఫీల్డ్ స్థాయిలో వైద్య సిబ్బంది చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీధర్, నీతి ఆయోగ్ కన్సల్టెంట్ ఉమాంగ్ కాటోచ్, జిల్లా ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నవనీత్, జిల్లా ప్లానింగ్ అధికారి సంజీవరావు, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామంలో అనుమానితులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తదుపరి వైద్య పరీక్షలు చేయించుకునేలా సూచనలు ఇచ్చారు.టీబీ నిర్మూలనలో భాగంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు గ్రామస్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అధికారులు తెలిపారు.

## భద్రాచలంలో ప్రతిభ ప్రోత్సాహక పరీక్షల నిర్వహణ: ఐటిడిఏ పీఓ రాహుల్



**భద్రాచలం, మార్చి 5. ( మన వార్త ప్రతినిధి ).**గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు ప్రతిభ ప్రోత్సాహక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. గురువారం భద్రాచలం ఏజీహెచ్ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించి విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సూచనలు చేస్తూ భయాందోళనలు లేకుండా తమలోని ప్రతిభను వెలికితీసి ధైర్యంగా పరీక్షలు రాయాలని చెప్పారు. ఈ పరీక్షలు భవిష్యత్తులో జేఈఈ, నీట్, ఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ప్రతిభతోనే పరీక్షలు రాయాలని, ఉపాధ్యాయులు లేదా ఇన్విజిలేటర్లు ఎలాంటి సహాయం చేయకూడదని అధికారులకు సూచించారు. పరీక్షలు పూర్తిగా పారదర్శకంగా, కట్టుదిట్టంగా నిర్వహించాలని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులకు ఆదేశించారు.పరీక్షా హాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాల గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అశోక్ కూడా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్ష హాల్లో సెల్‌ఫోన్లు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఉండకూడదని, ఇన్విజిలేటర్లు విద్యార్థుల సందేహాలకు వివరణ ఇవ్వకూడదని తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాల్లో చదువుతున్న మొత్తం 395 మంది విద్యార్థులు ఈ ప్రతిభ ప్రోత్సాహక పరీక్షలకు హాజరయ్యారు. భద్రాచలం ఏజీహెచ్ఎస్‌లో 103 మంది, పాల్వంచ ఆశ్రమ పాఠశాలలో 129 మంది, రొంపేడ్ ఏజీహెచ్ఎస్‌లో 87 మంది, ఖమ్మం గొల్లగూడెం ఏజీహెచ్ఎస్‌లో 71 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.పరీక్షలు ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించేందుకు సంబంధిత ఏటిడీవోలు, ఎస్సీఆర్పీలను ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్స్ స్క్వాడ్‌లుగా నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విటల్ బాబు, లక్ష్మీనారాయణ, శంకర్, మున్నా, హరిలాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఏరియా ఆసుపత్రిని నీతి ఆయోగ్ కన్సల్టెంట్ తనిఖీ



**భద్రాచలం, మార్చి 5. ( మన వార్త ప్రతినిధి ).**మారుమూల ఏజెన్సీ గ్రామాలలో నివసిస్తున్న గిరిజనుల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ముఖ్యంగా నవజాత శిశు మరణాలు జరగకుండా చూడటం వైద్యాధికారుల ముఖ్య బాధ్యత అని నీతి ఆయోగ్ కన్సల్టెంట్ ఉమాంగ్ కటోచ్ పేర్కొన్నారు.గురువారం భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రిని జిల్లా అధికారులతో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మాతృ మరియు నవజాత శిశు సంరక్షణ సేవలు ఎలా అందుతున్నాయో పరిశీలించారు. మేటర్నిటీ వార్డు, ఎస్ఎన్సీయూ, ఎన్ఆర్సీ విభాగాలను సందర్శించి అక్కడి సదుపాయాలు, అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు.లేబర్ రూమ్‌లో సాధారణ ప్రసవాలు ఎలా నిర్వహిస్తున్నారో, వాటి విధానాలపై వైద్య సిబ్బందిని ప్రశ్నించారు. ప్రసవం అనంతరం శిశువుల బరువును కొలిచే పరికరాలు, అవసరమైన వైద్య సదుపాయాలు ఉన్నాయా లేదా అన్న విషయాలను పరిశీలించారు. సంబంధిత రిజిస్టర్లను కూడా తనిఖీ చేశారు.అలాగే ఎస్ఎన్సీయూ విభాగంలో చికిత్స పొందుతున్న నవజాత శిశువుల పరిస్థితి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. నవజాత శిశు మరణాల రేటుపై ప్రత్యేకంగా విచారణ చేసి, భద్రాచలం ఎస్ఎన్సీయూలో మరణాల రేటు తక్కువగా ఉండటం గమనించారు. దీనికి కారణమైన జాగ్రత్తలు, చికిత్స విధానాలపై వైద్య సిబ్బందితో చర్చించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇతర జిల్లాలతో పోలిస్తే ఈ జిల్లాలో ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో నవజాత శిశు మరణాల రేటు తక్కువగా ఉండటం అభినందనీయమన్నారు. గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. మారుమూల ప్రాంతాల గిరిజనులకు మరింత వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సామగ్రిపై ప్రతిపాదనలు పంపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి సంజీవరావు, నీతి ఆయోగ్ అసిస్టెంట్ కన్సల్టెంట్ నవనీత్, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, ఆర్ఎంఓ డాక్టర్ రాజశేఖర్ తో పాటు వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఆకస్మిక తనిఖీ...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 05** యువతలో వృత్తి నైపుణ్యాల ను పెంపొందించేందుకు వీలుగా , సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకున్నప్పుడే యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురు వారం రోజు ఆలేరు మండలం లో గల అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఏ.టి.సి లో గల వివిధ రకాల కోర్స్ ల గురించి ప్రిన్సిపాల్ ను అడిగి ఉన్నారు. కలెక్టర్ విద్యార్థుల తో పాటు ట్రైనర్లతో శిక్షణ పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లడుతూ ఈ సెంటర్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని , అందరూ రెగ్యులర్ గా వస్తున్నారా అని ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసు కున్నారు. ఇక్కడ ట్రైనింగ్ పూర్తి చేసిన తర్వాత విద్యార్థులకి ఇంటర్న్‌షిప్ కల్పిస్తున్నారా..అని అడిగి తెలుసుకున్నారు. సెంటర్ లో ఉ న్న మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ , ఆటోమేషన్ , ఇండస్ట్రియల్ రోబోటిక్స్ , డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ , అడ్వాన్స్డ్ సి ఎస్ సి మిషనింగ్ టెక్నీషియన్ , వంటి కోర్సులు పై విద్యార్థులకి ఇస్తున్న శిక్షణ ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆలేరు ఐ.టి.ఐ ని పరిశీలించారు. ఇక్కడ ఏం కోర్సులు నేర్పిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక నైపుణ్యం కలిగి ఉండి , సరి కొత్త ఆలోచనలతో సృజనాత్మకతను చాటితే ఎంతో స్థాయికి చేరుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరికృష్ణ , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి , మండల తాసిల్దార్ ఆంజనేయులు , ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలపై జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడికి వినతి

**–ఆర్టీసీ ఎస్టి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి...**



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మార్చి 5 (మన వార్త):** రాష్ట్రంలో ఎస్సి, ఎస్టి వర్గాలు ఎదుర్కొంటున్న అన్యాయాలపై, ముఖ్యంగా ఆర్టీసీలో పనిచేస్తున్న ఎస్టి ఉద్యోగుల సమస్యలపై ప్రతినిధి బృందం జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను కలిసి వినతి పత్రం సమర్పించింది.రాష్ట్రంలో ఎస్సి, ఎస్టి వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని, పలు ప్రభుత్వ శాఖల్లో రిజర్వేషన్లు సక్రమంగా అమలు కాకపోవడం వల్ల ఈ వర్గాలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని కమిషన్ సభ్యుడి దృష్టికి తీసుకువచ్చారు.ముఖ్యంగా ఆర్టీసీలో పనిచేస్తున్న ఎస్టి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రమోషన్లలో జరుగుతున్న వివక్ష, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి అంశాలపై వెంటనే జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని ప్రతినిధులు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సి, ఎస్టి వర్గాలపై జరుగుతున్న అన్యాయాలు, వివక్షను అరికట్టేందుకు జాతీయ ఎస్టి కమిషన్ తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్‌బీఎంఐ ప్రధాన కార్యదర్శి బట్టు రాజయ్య నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్, వై. రమేష్, సూర్య నాయక్, కొమరయ్య, బాలు నాయక్, దేవుసింగ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్...



**నార్సింగి మార్చి 5 ( మన వార్త ప్రతినిధి)** నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే మహిళ భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్ సంతోష గౌండ స్వామి యాదవ్ భూమి పూజ నిర్వహించారు, ఈ సందర్భంగా ఐకెపి ఎపిఎం సృజన్, స్థానిక సర్పంచ్ సంతోష లు మాట్లాడుతూ ఇజిఎస్ నిధుల ద్వారా మహిళా సంఘ భవనాలు నిర్మించుకోవడం జరుగుతుందని గ్రామాలలో మహిళలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి భవనాలు లేక అద్దె భవనాలు ఉపయోగించుకోవడం జరుగుతుందని ఈ నెల ఆఖరి వరకు మహిళా సంఘ భవనాలను నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చుకునే విధంగా పనులు చేపట్టాలని వారు కోరారు, ఈనెల 31వ తేదీ వరకు భవన నిర్మాణాలు పూర్తీ అయితే బిల్లులు కూడా ఒకేసారి తీసుకోవడానికి అవకాశం ఉంటుందని భవన నిర్మాణానికి ముందుకు వచ్చినవారు త్వరగా భవనాలను పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చుకునే విధంగా కృషి చేయాలని వారు అన్నారు, మండలంలోని ప్రతి గ్రామానికి మహిళా సంఘ భవనాలను నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్ని గ్రామాలలో కూడా పనులు ప్రారంభించి త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంతోష గౌండ స్వామి యాదవ్, ఏపిఎం సృజన్, పాలకవర్గ సభ్యులు శ్రీనివాస్, అరుణ్ యాదవ్,నవీన్ కుమార్, మల్లేశం, మురళి, లక్ష్మీ, నవనీత, సీసీలు శోభ, శ్రీనివాస్ గౌడ్, గ్రామ సంఘం అధ్యక్షురాలు రమాదేవి, మాధురి, మంజుల, గ్రామస్తులు రవీందర్ గౌడ్, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో మరో రోడ్డు ప్రమాదం



**ఎల్కతుర్తి మార్చి 5 మనవార్త ప్రతినిధి** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎంపిడీఓ కార్యాలయం ముందు ఉన్న వెటర్నరీ ఆసుపత్రి సమీపంలో గురువారం విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుపై వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో భీమదెరపల్లి మండలానికి చెందిన తంగిరెడ్డి రాదమ్మ (సుమారు 60-70 సంవత్సరాలు) లారీ కిందపడడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. ఆమెతో పాటు ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న ఆమె మనవడు గంగిరెడ్డి కిరణ్ గాయపడగా, స్థానికులు వెంటనే అతనిని సమీప ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని రాదమ్మ మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.గమనించదగ్గ విషయం ఏమిటంటే, ఇదే ప్రాంతంలో వారం రోజుల్లో మూడోసారి రోడ్డు ప్రమాదం చోటుచేసుకోవడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. వారం రోజుల క్రితం ఇదే ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, రెండు రోజుల క్రితం సూరారం గ్రామానికి చెందిన దులం ప్రభాకర్ తీవ్రంగా గాయపడ్డారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజల ప్రాణ భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జడ్పీహెచ్ఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్ కు శంకుస్థాపన



**ఎలుకతుర్తి మార్చి 5 మనవార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలోని జడ్.పి. హెచ్.ఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్ కు సర్పంచ్ ముప్పు మానస మహేందర్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 19.90 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఈ కాంపౌండ్ వాల్ పనులను ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముప్పు మానస మహేందర్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టి పి సి సి మెంబర్ అశోక్ రెడ్డి, మండల నాయకులు వీరమల్ల రంజిత్ రెడ్డి ,డాక్టర్ రమేష్, హింగే శ్రీకాంత్ , ఎంఈఓ చదువుల సత్యనారాయణ, ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంగా గోపాల్‌పూర్ సర్పంచ్ కర్రే లక్ష్మి కృషి



**ఎల్కతుర్తి మార్చి 05 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలం గోపాల్‌పూర్ గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సర్పంచ్ కర్రే లక్ష్మి ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారు. గ్రామ అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.ప్రతి రోజు ఉదయం గ్రామంలో తిరుగుతూ పరిశుభ్రత పనులు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరా వంటి సమస్యలను పరిశీలిస్తూ వెంటనే పరిష్కారం చూపిస్తున్నారు. గ్రామంలో ఎక్కడైనా సమస్య ఉన్నట్లు తెలిసినా తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు గ్రామంలో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ కాలువల శుభ్రపరచడం, చెత్త నిర్వహణ, తాగునీటి సౌకర్యాల మెరుగుదల వంటి పనులు కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజల సహకారంతో అన్ని విభాగాల్లో గోపాల్‌పూర్‌ను ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సర్పంచ్ కర్రే లక్ష్మి తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం అందరూ ఒకే తాటిపై నిలబడి కలిసి పనిచేస్తే గోపాల్‌పూర్‌ను నిజమైన ఆదర్శ గ్రామంగా మార్చగలమని ఆమె అన్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ఆమె స్పష్టం చేశారు.అలాగే రాబోయే రోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గోపాల్‌పూర్‌ను మండలంలోనే కాక జిల్లాలో కూడా ఒక మోడల్ విలేజ్గా నిలపాలని సంకల్పంతో పనిచేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

## బి.ఎన్ తిమ్మాపురం సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేత...

**–తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డ్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 05** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బి.ఎన్ తిమ్మాపురం గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి జిల్లాకు నూతనంగా వచ్చిన కలెక్టర్ అనురాగ్ జయంతిని మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సర్పంచ్ కలెక్టర్ తో మాట్లాడుతూ బస్వాపురం రిజర్వాయర్ లో మా బి.ఎన్ తిమ్మాపురం గ్రామం పూర్తిగా ముంపునకు గురవుతున్న దని , కొన్ని సంవత్సరాలుగా మా గ్రామం యొక్క నష్ట పరిహారాల కోసం పోరాడు తున్నామని , బి.ఎన్ తిమ్మా పురం గ్రామం పై ప్రత్యేకంగా దృష్టి సారించి , మా ఇండ్లకు నష్టపరిహారం , పట్టా కబ్జా భూముల నష్టపరిహారాన్ని ప్రభుత్వంతో మాట్లాడి త్వరగా ఇప్పించే విదంగా కృషి చేసి సమస్యలన్నింటిని పరిష్కరించాలని , మాకు కేటాయించిన పునరావాస నూతన గ్రామాన్ని సందర్శించి మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ సాను కూలంగా స్పందించి సర్పంచ్ తో మాట్లాడుతూ అతి త్వరలో మీ నూతన గ్రామాన్ని సందర్శించి మీకు రావాల్సిన నష్టపరిహాలపై ప్రభుత్వంతో మాట్లాడి , ముంపు గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.డి సమి ఉద్దీన్ , మోర నర్సి రెడ్డి , కౌన్సిలర్ తహెరా మజర్ పాషా బబ్లు , మాజీ వార్డు సభ్యులు దొంకేన అశోక్ గౌడ్ , వల్లందాసు పరమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అజ్మీర రాజు నాయక్ సర్పంచ్ ఆధ్వర్యంలో గిరిజన వాసుల హోలీ పండుగ సంబరాలు




**ఎల్లారెడ్డి పేట మార్చి:05( మన వార్తా ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బాకూరు పల్లె గ్రామం లోని ఈరోజు హోలీ పండుగ ఘనంగా సర్పంచ్ అజ్మీర రాజు నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు అత్యంత ఆనందంగా అంగరంగ వైభవంగా రంగులు జల్లుతూ హోలీ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులకు పేరుపేరునా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ అజ్మీర రాజు నాయక్, గ్రామస్తులు సుఖ సంతోషాలతో పాడి పంటలతో ఆనందంగా పిల్లాపాపలతో చల్లగా ఉండాలని తండా వాసులతో కలిసి అజ్మీర రాజు నాయక్ ఈరోజు హోలీ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు

## ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఓ వెంకటేష్



**ఎల్లారెడ్డిపేట మార్చి 05 : (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఓ వెంకటేష్ ను గురువారం బదిలీ చేస్తూ రాష్ట్ర పోలీస్ కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి ఈయన గతంలో వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్గా పని చేశారు, ఇక్కడ పనిచేసిన సీఐ శ్రీనివాస్ గౌడ్ మల్టీజోన్ ఐ జి పి ఆఫీస్ హైదరాబాద్ కు బదిలీ అయ్యారు.

## డ్రోన్ల సహాయంతో కాలం ఆదా



**-రూ.4 లక్షల సబ్సిడీతో వ్యవసాయ డ్రోన్లు...**
**-సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్ విజయ్ చంద్ర....**

**మధిర, మార్చి5( మన వార్త ):**తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే కాకుండా, సాగులో లేటెస్ట్ టెక్నాలజీని ప్రవేశపెట్టేందుకు డ్రోన్లను 40% సబ్సిడీ తో ఇచ్చుటకు నిర్ణయించడం జరిగింది .రైతులకు శ్రమ తగ్గించి,దిగుబడి పెంచడమే ఈ పథకం వెనుక ఉన్న లక్ష్యం. ఒక్కో డ్రోన్ కొనుగోలుపై 40 శాతం సబ్సిడీ లేదా గరిష్టంగా రూ.4 లక్షల వరకు రాయితీ ఇవ్వనున్నారు. ఈ పథకంలో మొదటి విడతలో భాగంగా మధిర డివిజన్ లో రెండు డ్రోన్లను సబ్సిడీ మీద ఇవ్వడం జరుగుతుంది. నేరుగా రైతులకే కాకుండా, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలకు,మహిళా సంఘాలకు మంజూరు చేయడం జరుగుతుంది .వ్యవసాయంలో డ్రోన్ల తో పొలాల్లో పురుగుమందులు, సూక్ష్మ పోషకాలను పిచికారీ చేయడానికి కేవలం నిమిషాల్లోనే ఆ పని పూర్తి చేయవచ్చు. దీనివల్ల సమయం దాదాపు 80 శాతం వరకు ఆదా అవుతుంది.అంతేకాకుండా, మందులు పంట అంతటా సమానంగా పడటం వల్ల పురుగుల ఉధృతి తగ్గి దిగుబడి పెరుగుతుంది.కూలీల కోసం వెతకాల్సిన అవసరం లేకుండా, ఖర్చు కూడా భారీగా తగ్గుతుంది. ఈ పథకం కింద లబ్ధి పొందలనుకునే రైతులు తమ మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయాల్లో సంప్రదించి దరఖాస్తు చెయ్యవచ్చు అక్కడ సబ్సిడీ శాతం, అర్హతలు, దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు అందుబాటులో ఉంటాయి. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు మంజూరు చేయబడును.

## దుమ్ముగూడెం అంగన్వాడి కేంద్రంలో నీతి ఆయోగ్ జాతీయ బృందం సమీక్ష

**- పోషకాహార కార్యక్రమాల అమలుపై సీడీపీవో జ్యోతి వివరణ...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం, మార్చి 5. ( మన వార్త ప్రతినిధి ).**దుమ్ముగూడెం అంగన్వాడి కేంద్రాన్ని గురువారం నీతి ఆయోగ్ నుంచి వచ్చిన జాతీయ స్థాయి బృందం సందర్శించి మాతా-శిశు సంరక్షణ, పోషకాహార కార్యక్రమాల అమలును సమీక్షించింది. ఈ సందర్భంగా గ్రామీణ ఆరోగ్య, పారిశుద్ధ్యం మరియు పోషకాహార కమిటీ (విఎచ్ఎన్ఎస్సి) కార్యకలాపాలు, గ్రామ ఆరోగ్య ప్రణాళిక రూపకల్పన, ఆరోగ్య-పోషకాహార దినాల నిర్వహణ వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సీడీపీవో జ్యోతి అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలపై సమగ్ర వివరాలు తెలియజేశారు. గ్రోత్ మానిటరింగ్, పోషకాహార లోపం ఉన్న పిల్లలకు “బాలం మృతం ప్లస్” పథకం అమలు, కిశోర బాలికలకు అందిస్తున్న పోషకాహార కిట్లు, ఎక్కువగా పోషకహార లోపంతొ ఉన్నా బాలలను న్యూట్రిషన్ & రెహబిలిటేషన్ సెంటర్, భద్రాచలం నందు జాయిన్ చేయుట మరియు పోషకాహార కార్యక్రమాల పురోగతిని ఆమె వివరించారు. గ్రామాల్లో మాల్న్యూట్రిషన్ సమస్య తగ్గించేందుకు చేపడుతున్న చర్యలను కూడా బృందానికి వివరించారు. దుమ్ముగూడెం పంచాయతీ కార్యదర్శి గ్రామ పారిశుద్ధ్య చర్యలపై వివరాలు అందించగా, ఎఫర్ట్ ఎన్జీఓ ప్రతినిధులు మౌనిక, నరసింహ రావు తమ సంస్థ చేపట్టిన ప్రోటీన్ గార్డెన్, కిచెన్ గార్డెన్ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల పోషకాహారాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ ప్రతినిధి ఉమాంగ్ కటోచ్, అసిస్టెంట్ కన్సల్టెంట్ నవనీత్, జిల్లా ప్రణాళికా అధికారి కె. సంజీవ్ రావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, దుమ్ముగూడెం సర్పంచ్ చిన్నక్క , ఉప సర్పంచ్ సతీష్, పంచాయతి సెక్రటరీ నరేష్, సూపర్వైజర్లు సహన, సౌమ్య, ఎఫర్ట్ సంస్థ ప్రతినిధులు మౌనిక, నరసింహారావు మరియు ఇతరులు పాల్గొన్నారు.




## రైతుబంధు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న విమర్శలు




**ములుగు జిల్లా మార్చ్ 5 మన వార్తా ప్రతినిధి**ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులు భూక్య జంపన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికలు సమీపించినప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుబంధు గుర్తుకు వస్తుందని ఆయన ఆరోపించారు. రైతుల సంక్షేమం గురించి పెద్ద ఎత్తున హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.ప్రభుత్వం రైతుబంధు నిధుల విడుదల విషయంలో స్పష్టత లేకుండా పూటకో తేదీ ప్రకటిస్తూ రైతులను అయోమయంలోకి నెట్టేస్తోందని జంపన్న అన్నారు. రైతులు పండిస్తున్న పంట కాలం సగం పూర్తయిపోయినా ఇప్పటికీ రైతుబంధు అందని పరిస్థితి కొనసాగుతుందని పేర్కొన్నారు. దీనివల్ల విత్తనాలు, ఎరువులు, సాగు ఖర్చుల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రైతులు తమ భూముల్లో కష్టపడి పంటలు పండిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి రావాల్సిన సహాయం అందక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. రైతులకు వెంటనే రైతుబంధు నిధులు విడుదల చేయకుండా ఆలస్యం చేయడం రైతుల పట్ల అన్యాయమని జంపన్న అభిప్రాయపడ్డారు.రైతుల సమస్యలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆయన విమర్శించారు. రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేసి, పెండింగ్లో ఉన్న రైతుబంధు నిధులను విడుదల చేయాలని భూక్య జంపన్న డిమాండ్ చేశారు. రైతుల పట్ల ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు.

## మొలంగూర్ లో తాళం వేసిన ఇంట్లో చోరీ...



**శంకరపట్నం:మార్చి05(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. స్థానికులు,బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మొలంగూర్ గ్రామానికి చెందిన మరాఠి రాజేశ్వరి మూడు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యానికి జమ్మికుంట మండలం ధర్మారం గ్రామానికి వెళ్ళింది. గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటికి వచ్చిన రాజేశ్వరి ఇంటి తాళం పలిగి ఉండడంతో కంగారు పడింది. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళాలు పగలగొట్టి ఇంట్లో వస్తువులు,బట్టలు చిందర వందరగా పడి ఉన్నాయి. బీరువాలో దాచిన అర్థ తులం బంగారం,50తులాల వెండి పట్టీలు,30 వేల నగదును దొంగలు దోచుకెళ్ళారని బాధితురాలు తెలిపింది. సుమారు 2లక్షల వరకు నష్టం వాటిల్లిందని బోరున విలపిస్తూ తెలిపింది. సమాచారం అందుకున్న కేశవపట్నం పోలీసులు మొలంగూర్ గ్రామానికి చేరుకొని దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించారు. క్లూస్ టీమ్ ను రప్పించి వేలిముద్రలు సేకరించారు.

## దాసరి శ్రీనివాసరావు కుమార్తె వివాహ వేడుకకు హాజరైన పల్లా ,లింగాల



**మధిర మార్చి5( మన వార్త):**మధిర పట్టణానికి చెందిన దాసరి శ్రీనివాసరావు కుమార్తె వివాహం గురువారం మధిర మండల పరిధి దెందుకూరు శ్రీరస్తు కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు జనగాం ఎమ్మెల్యే పల్లా రాజశేఖర్ రెడ్డి,ఖమ్మం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొగ్గుల భాస్కర్ రెడ్డి, 20వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ ముత్తవరపు రాణి ప్యారి, 20వ వార్డు మాజీ కౌన్సిలర్ వేముల శ్రీను, చిదిరాల రాంబాబు, నాగలవంచ రామారావు, వంగవీడు మాజీ సర్పంచ్ వీరా రాఘవ రెడ్డి, 9వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ ఆళ్ళ నాగబాబు, మడుపల్లి బీఆర్ఎస్ పార్టీ బాధ్యుడు ఐలులూరి ఉమామహేశ్వర రెడ్డి, మాటూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆడబిడ్డల పెళ్లిలకు బీర్ల ఫౌండేషన్ పెళ్లి కానుక...



**-కానుకనందజేసిన బీర్ల పౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 05** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం బీర్ల ఆయిలయ్య నివాసంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య సతీమణి , బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన గర్దాసు రమ్య-క్రాంతికుమార్ దంపతుల కూతురు వివాహానికి అలాగే యాదగిరి గుట్ట మండలం మాసాయి పేట గ్రామానికి చెందిన ఆలకుంట్ల లక్ష్మి-యాదగిరి దంపతుల కూతురు వివాహానికి మరియు మోట కొండూరు మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన వంగా లలిత-రమేష్ దంపతుల కూతుర్ల వివాహానికి గురువారం రోజున వివాహ కానుకలను బీర్ల పౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత తన సహస్తాలతో స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా బీర్ల అనిత మాట్లాడుతూ బీర్ల ఫౌండేషన్ ద్వారా అవసర మైన కుటుంబాలకు ఎల్లప్పుడూ తమ సహయ సహాకారులను అందిస్తామని హామీ ఇచ్చారు.

## రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్ల పంపిణీ



**కల్వకుర్తి. మార్చి 5 మన వార్తా ప్రతినిధి** ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు & టాస్క్ సీ.ఓ.ఒ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో. నియోజకవర్గ వ్యాప్తంగాకడ్తాల్,ఆమనగల్,మాడుగుల,తలకొండపల్లి,కల్వకుర్తి, వెల్దండ మండలాల్లోదాదాపు 3,600 కు పైగా ముస్లిం మైనారిటీ కుటుంబాలకు ఖర్జూర పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ శాంతి, ప్రేమ, ఐక్యతకు ప్రతీకగా నిలిచే పవిత్ర రంజాన్ మాసం ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక స్పూర్తిని కలిగిస్తుందని అన్నారు,ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు ఆచరించే ఉపవాస దీక్షలు ఆత్మశుద్ధికి,ఆధ్యాత్మిక సాధనకు నిదర్శనమని తెలిపారు,ప్రతి రోజు ఉపవాసాలు ఆచరిస్తూ మనసునుపవిత్రంగాఉంచుకోవడం, ప్రేమ, కరుణ, దానం వంటి గొప్ప విలువలను ఆచరణలో పెట్టడం రంజాన్ మాసం గొప్పతనమని,ఈ పవిత్ర సమయంలో తనవంతు చిరు కానుకగా ముస్లిం మైనారిటీ సోదరులకు ఖర్జూర పండ్లను పంపిణీ చేయడం ఎంతో ఆనందంగాఉందనితెలిపారు,మైనారిటీ సోదరుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తనవంతు తోడ్పాటును అందిస్తానని తెలుపుతూపవిత్ర రంజాన్ మాసం ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, ఐశ్వర్యంనింపాలనిఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలోస్థానిక ముస్లిం మైనార్టీ నాయకులతో పాటు ఆయా మండలాల ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,రఘు,లింగం,గణేష్,యాదయ్య,విజయ్,శ్రీపతి,శేఖర్,నాగిళ్ళ శివ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్ మాస ఇఫ్తార్ విందులు...

**-కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్...**

**కల్వకుర్తి మార్చ్ 5 మన వార్తా ప్రతినిధి** పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు మతసామరస్యంతో పాటు హిందూ ముస్లీంల ఐక్యతను సూచిస్తాయని కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లు పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల సమీపంలో రియల్ ఎస్టేట్ యజమాని ఫరూక్ అహ్మద్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లు ముస్లీం సోదరులకు ఉపవాస దీక్షను విరమింపజేశారు. అనంతరం కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ముస్లీం సోదరులు పవిత్ర రంజాన్ మాసాన్ని సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. నెల రోజుల పాటు కఠిన నియమాలతో ముస్లీం అల్లాను ప్రతినిత్యం ప్రార్థించే ముస్లీం సోదరుల భక్తి విశేషమని పేర్కొన్నారు. అల్లా దయతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లతో వివిధ వార్డుల కౌన్సిలర్లకు ఫరూక్ అహ్మద్ శాలువ పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మనీలా సంజీవ్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు షేక్ ఏజాస్,మక్బూల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మసూద్,మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఖలీల్,మాజీ కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, బాలునాయక్, నాయకులు చంద్రకాంత్ రెడ్డి,ఇంతియాజ్ ఖాన్, జహీర్,ముక్తాధర్, అఖిల్, మాజీద్,గౌస్,పదకంటి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



## గోల్డ్ లోన్ పేరుతో ఖాతాదారుల దగ్గర అధిక డబ్బులు వసూళ్లు..

**-యూనియన్ బ్యాంక్ ముస్తాబాద్ శాఖ...**

**రాజన్న సిరిసిల్ల, మార్చ్ 05 మన వార్త** రాజన్న సిరిసిల్ల జిల్లా : ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఆంధ్ర బ్యాంక్ ముస్తాబాద్ శాఖలో గోల్డ్ లోన్ కోసం వెళ్లిన ఖాతాదారులకు ఫ్రాంకింగ్ చార్జీల పేరుతో అధిక వసూళు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణంగా 200 ఉండాల్సిన ఫ్రాంకింగ్ ఫీజుకు 400 వసూలు చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. అదనంగా మరో 200 తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విధంగా రెట్టింపు వసూళ్లతో ఖాతాదారులు ఇబ్బందులు పడుతూ, లక్షల్లో డబ్బు దండుకుంటున్నారని అంటున్నారు. ఫ్రాంకింగ్ సేవలను సిద్దిపేట నుంచి తీసుకొచ్చి ముస్తాబాద్ యూనియన్ బ్యాంక్‌లోనే విక్రయాలు చేస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి..అసలు బ్యాంకులోనే ఫ్రాంకింగ్ చేయవచ్చా అనే ప్రశ్నలకు స్పష్టత ఇవ్వకుండా ఎవరికి చెప్పుకుంటావో చెప్పు అంటూ సమాధానం ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు దర్యాప్తు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు..

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పాఠశాల అభివృద్ధిపై సమావేశం



**వాజేడు మార్చి 5 మనవార్త** వాజేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సోయం ఆనందరావు అధ్యక్షతన,ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణపై పరిశుభ్రత పారిశుద్ధ్యం సంస్థాగత నిర్వహణ రికార్డు నిర్వహణ,పరిపాలన సామర్థ్యంపై ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని ఎంఈఓ విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు బౌగోళిక భౌతిక పరిస్థితులకు అనుసరించి మండల పరిధిలోని పాఠశాలల స్థితిగతలను,పరిస్థితులను,వనరులను ఈ నెల 6 వ తేదీ నుండి 15 వ తేదీ లోపు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ భౌతిక వనరులు, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,తరగతి గదులు ,ఏవైనా మరమత్తులు ఉంటన్నట్లయితే వెంటనే చేసుకోవాలని మండల పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు చూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు,డిజిటల్ పాలన ఈ ఆఫీస్ ఆస్తులు నిర్వహణ వాటిపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు.ఇట్టి కార్యక్రమానికి మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## గూడెం గ్రామంలో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం...



**రాజన్న సిరిసిల్ల, మార్చ్ 05 మన వార్త** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని శ్రీ అందాల్ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో ఏడవ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయ కమిటీ శాశ్వత గౌరవ అధ్యక్షులు శ్రీ చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు, చైర్మన్ గంభీరావుపేట రాజమణి, బాలమల్లు ఆలయ కమిటీ పాలకవర్గం ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో మూడవ రోజు స్వామివారికి అష్టోత్తర శతకలాభిషేకం (108), నిత్య సుదర్శన వాహనం, అభిషేకం, హోమం, పూర్ణాహుతి, బలిహరణం, తీర్థప్రసాదం వంటి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో నిర్వహించారు,ఈ సందర్భంగా ఆలయ పండితులు మాట్లాడుతూ, లోకనాయకుడైన శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం గురువారం నాడు ఘనంగా నిర్వహించారు,శ్రీ అందాల్ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాలు, మండలాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు అనంతరం స్వామివారి దర్శనం స్వామివారికి ఓడిబియ్యం సమర్పించారు, అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత దాతలు సరిత రమాపతిరావు, బైరనేని వెంకటేశ్వరరావు, శ్రుతి, ఆలయ కమిటీ చైర్మన్ బాలమల్లు, విద్యాసాగర్ రావు, మాజీ జెడ్పిటిసి శరత్ రావు మాజీ ఎంపీటీసీలు చిట్నేని శ్రీనివాసరావు, ఎల్లా గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టిని అంజన్ రావు, బొప్ప శంకర్, గిరి, తిరుపతి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు టవల్స్ వితరణ..




**జమ్మికుంట,మార్చి 05( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ లో గల సాయి సదన్ లోని దివ్యాంగ విద్యార్థులకు జమ్మికుంట మండలం నాగంపేట గ్రామానికి చెందిన మాడూరి జగదీశ్వరి సరళ దంపతుల కుమార్తె మాడూరి సంతోషి జ్ఞాపకార్థం ఆశ్రమంలోని దివ్యంగ విద్యార్థులకు టవల్స్, స్వీట్స్, బిస్కెట్స్ పంపిణీ చేసి భోజన వితరణ చేశారు. ఈ సందర్భంగా మాడూరి జగదీశ్వర్ మాట్లాడుతూ మా పాప సంతోషి దివ్యంగా విద్యార్థురాలు అయినా కూడా మాకు ఆడపిల్ల కాబట్టి ఎంతో ఆనందంగా సంతోషంగా ఉండేదని, ఆమె మా ఇంటి మహాలక్ష్మి అని, ఆమె లేని లోటు మాకు చాలా బాధగా ఉందని, ఆమె జ్ఞాపకార్థం దివ్యాంగ పిల్లలకు, ఈ చిన్న సహకారం చేసినందుకు మాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మున్ముందు ఇంకా ఆశ్రమానికి సహకారం అందించడానికి తోడ్పడతామని మాటూరి జగదీశ్వర్ సరళ దంపతులు తెలిపారు. సహకారాన్ని అందించిన మాడూరి జగదీశ్వర్ సరళ లకు పేరెంట్స్ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు తెలిపారు.

## సమస్యల పరిష్కారం దిశగా కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్ ముందడుగు..




**జమ్మికుంట, మార్చి 05( మన వార్త ప్రతినిధి):** ప్రజల సమస్యల పరిష్కారం దిశగా కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్ నడుంబిగించారు.జమ్మికుంట మున్సిపల్ పరిధిలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ 5వ వార్డ్ కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల దిశగా నిత్యం వార్డు ప్రజల సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ అధికారులతో మమేకమై వార్డు సమస్యలను పరిష్కరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి వార్డులోని సమస్యలపై దృష్టి పెట్టి అన్నిటిని ఒక్కొకటిగా పరిష్కరిస్తూన్నట్టు తెలిపారు. ముఖ్యంగా రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు పవిత్రంగా ఉపవాస దీక్షలు గడుపుతున్న సందర్భంలో రైల్వే ట్రాక్ పక్కన ఉన్న మసీదు పరిసర ప్రాంతాల దగ్గర ఉన్న మట్టి కుప్పలను మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి జేసీబీ సహాయంతో మట్టిని ట్రాక్టర్లతో బయటకు తరలించినట్టు మసీదు పరిసర ప్రాంతాలు అన్నిటిని మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించడం తో పాటు మజీద్ దగ్గర స్ట్రీట్ లైటింగ్ వేయించడం జరిగిందని అన్నారు.అలాగే ప్రధానంగా పిట్టల వాడకు రోజు వచ్చే త్రాగునీరు పైప్ లైన్ పగిలి నీరు వృధాగా పోతుండగా వాటిని మున్సిపల్ ఏఈ వికాస్ తో మాట్లాడి తక్షణమే పైప్ లైన్ పగిలిన ప్రాంతంలో మరమ్మత్తులు చేయించినట్టు, నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పనిచేసినట్లు తెలిపారు. కౌన్సిలర్ వెంట యూత్ నాయకులు ఎలగందుల రాజేష్,రాయిళ్ళ సాయికుమార్, రోమల రాజ్ కుమార్, దాసరి రామ్మూర్తి, జమీర్,అక్బర్ షా, అబ్బాస్,సప్పిడి రాజయ్య, మున్సిపల్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ మహేష్,జవాన్ రాజు, ఫిట్టర్, వాటర్ బాయ్ మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మహిళా దినోత్సవ సభ కరపత్రం ఆవిష్కరణ..



**జమ్మికుంట, మార్చి 05( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణంలో అసంఘటిత కార్మిక మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న సభకు సంబంధించిన కరపత్రాన్ని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) గురువారం ఆవిష్కరించారు.సంఘం ప్రతినిధులు చైర్మన్‌కు కరపత్రాన్ని అందజేసి సభ లక్ష్యాలను వివరించారు.మహిళా కార్మికుల హక్కులు, సంక్షేమం మరియు సమస్యల పరిష్కారంపై ఈ సభలో చర్చించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న మహిళలు సమాజానికి కీలక శక్తి అని పేర్కొన్నారు.వారి సమస్యలను వెలుగులోకి తీసుకురావడం అత్యంత అవసరమని అన్నారు.సంఘం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ఆయన తెలిపారు.మహిళలు ఐక్యంగా ముందుకు వస్తే మరింత బలంగా నిలబడగలరని సూచించారు.రాబోయే సభకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అసంఘటిత కార్మిక మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు.ఆ పథకాల ప్రయోజనాలను మహిళలు వినియోగించుకోవాలని సూచించారు.సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ సభ ద్వారా మహిళల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి మహిళలు పాల్గొనేలా సంఘ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారని వెల్లడించారు.సంఘం కార్యకర్తలు మహిళలను ఆహ్వానిస్తూ ప్రచారం చేపట్టారు.సభ తేదీ, సమయం మరియు స్థల వివరాలను కరపత్రంలో పేర్కొన్నారు.మహిళల హక్కుల పరిరక్షణే సంఘం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.సంఘటిత శక్తితోనే మార్పు సాధ్యమని స్పష్టం చేశారు.ఈ సభ విజయవంతం కావాలని స్థానిక ప్రజలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసంఘటిత కార్మిక మహిళా సంఘం కన్వీనర్ అరికిల్ల స్రవంతి, కో కన్వీనర్ శనిగరం స్వప్న తదితరులు పాల్గొన్నారు..

## వివాహ వేడుకలకు హాజరైన ప్రణవ్..



**జమ్మికుంట/హుజురాబాద్,ఫిబ్రవరి 06( మన వార్త ప్రతినిధి):**హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలో పలు శుభకార్యాలకు కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని,కౌన్సిలర్లు,సీనియర్ నాయకులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లాడ్జిల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ హెచ్చరిక

**-మైనర్లకు గదులు ఇస్తే కఠిన చర్యలు: వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ కీలక ఆదేశాలు..**

**-రాజన్న క్షేత్రంలో నిఘా నీడ.. లాడ్జిల్లో సీసీ కెమెరాలు, మద్యపాన నిషేధం తప్పనిసరి!**

**వేములవాడ మార్చి 05 (మన వార్త )**వేములవాడ పట్టణ పరిధిలోని లాడ్జిలు మరియు వసతి గృహాల నిర్వాహకులతో టౌన్ పోలీసులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పట్టణంలోని శాంతిభద్రతల పరిరక్షణ మరియు భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పలు కీలక సూచనలు జారీ చేశారు. ౹ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ, ప్రతి లాడ్జిలో అతిథుల వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. గదులు అద్దెకు తీసుకునే వారి ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి ప్రతులను భద్రపరచాలని సూచించారు. ముఖ్యంగా 18 ఏళ్లలోపు మైనర్లకు తల్లిదండ్రులు లేదా చట్టబద్ధమైన సంరక్షకులు లేకుండా గదులు కేటాయించకూడదని స్పష్టం చేశారు. ౹అంతేకాకుండా, ప్రతి లాడ్జి ప్రాంగణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, రికార్డింగ్‌ను నిర్ణీత కాలం పాటు భద్రపరచాలని తెలిపారు. లాడ్జి గదుల్లో మరియు ప్రాంగణంలో మద్యపానాన్ని పూర్తిగా నిషేధించాలని, దీనికి సంబంధించిన బోర్డులను భక్తులకు కనిపించేలా ప్రదర్శించాలని పేర్కొన్నారు. పోలీసు నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు.



## క్రీడా పాఠశాలల ప్రవేశాల పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల మార్చి 05 (మన వార్త )**క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం ఆవిష్కరించారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ తెలంగాణా రాష్ట్రం లోని వివిధ క్రీడల పాఠశాలలు: హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ లో 2026-27 విద్యా సంవత్సరంలో 4.వ తరగతిలో ఆసక్తి గల బాలబాలికలు ప్రవేశము లేదా అడ్మిషన్ పొందే వివరాలతో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

## కంచెట్టి గంగాధర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**-ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి పై ఆరా...**

**-ధైర్యంగా ఉండాలని భరోసా...**

**నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి( మన వార్త) మార్చి 5**నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలోని డిచ్పల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్ గత కొన్నిరోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పలకరించి, సాధకబాధకాలు అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే వెంట స్థానిక పార్టీ నాయకులు అమృత పూర్ గంగాధర్, శ్యాంసన్,ధర్మగౌడ్, వాసు,పోలసాని శ్రీను, రామచందర్ గౌడ్, నర్సయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బంగారం ధరల్లో మార్పు నగరాల వారీ రేట్లు



**హైదరాబాద్** భారతదేశంలో బంగారం ధరలు గురువారం కూడా మార్పులతో కొనసాగుతున్నాయి. పశ్చిమ ఆసియాలో ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు అంతర్జాతీయ మార్కెట్లపై ప్రభావం చూపుతున్నాయి. ఈ పరిణామాల కారణంగా బంగారం కొనుగోలుదారులు, వ్యాపారులు పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తున్నారు.ప్రస్తుతం దేశీయ మార్కెట్లో పది గ్రాముల ఇరవై నాలుగు క్యారెట్ల బంగారం ధర సుమారు ₹1,64,646 వద్ద ఉంది. దేశంలోని బంగారం వ్యాపార సంఘం ప్రకారం, పది గ్రాముల ఇరవై నాలుగు క్యారెట్ల బంగారం ధర ₹1,62,548గా నమోదైంది.ఇరవై మూడు క్యారెట్ల బంగారం పది గ్రాములకు ₹1,61,897, ఇరవై రెండు క్యారెట్ల బంగారం ధర ₹1,48,894, పదహారు క్యారెట్ల బంగారం ధర ₹1,21,912, పద్నాలుగు క్యారెట్ల బంగారం ధర ₹95,901 గా ఉన్నాయి.అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు కూడా పెరుగుదల దిశలో కదులుతున్నాయి. ఒక ఔన్స్ బంగారం ధర వి5,398 కి సమీపంగా ఉండగా, భవిష్యత్ ఒప్పందాల్లో కూడా పెరుగుదల కనిపిస్తోంది.ప్రధాన నగరాల్లో బంగారం ధరలు వేర్వేరు ఉన్నాయి. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, పాట్నా, లక్నో, బెంగళూరు, హైదరాబాద్, పుణే, నాగపూర్ లాంటి ప్రధాన నగరాల్లో ఇరవై నాలుగు, ఇరవై రెండు, పదహారు క్యారెట్ల ధరలు భిన్నంగా నమోదయ్యాయి. చెన్నైలో ఇరవై నాలుగు క్యారెట్ల బంగారం ₹1,65,820, ఇరవై రెండు క్యారెట్లు ₹1,52,000, పదహారు క్యారెట్లు ₹1,31,000 గా ఉన్నాయి.ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న రాజకీయ ఉద్రిక్తతలు, డాలర్ విలువలో మార్పులు, కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు వంటి అంశాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, బంగారం ధరలకు తక్షణ మద్దతు సుమారు ₹1,48,000 వద్ద ఉండగా, పైస్థాయి ప్రతిఘటన ₹1,65,000 నుండి ₹1,80,000 మధ్య ఉండవచ్చు.

## వార్ ఎఫెక్ట్ భారత్ బాస్మతి బియ్యం ఎగుమతులకు తలెత్తిన సమస్యలు



**హైదరాబాద్** మధ్యప్రాచ్యంలో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులు భారత మార్కెట్లపై ప్రత్యక్ష ప్రభావం చూపుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందిన సుగంధ బాస్మతి బియ్యం ఇప్పుడు ఢిల్లీలోని నయా బజార్ గిడ్డంగుల్లో నిలిచిపోతోంది. ఎగుమతులు దాదాపు పూర్తిగా ఆగిపోయాయి. వ్యాపారులు, రైతులు, ఎగుమతిదారులు, దేశ ఆర్థిక వ్యవస్థపై దీని భారం పడుతోంది. ఎగుమతిదారుల ప్రకారం, సుమారు 4 లక్షల టన్నుల బాస్మతి వివిధ ప్రదేశాల్లో నిలిచిపోయింది. కొన్ని సరుకులు సముద్రంలోనే నిలిచిపోయాయి, మరికొన్ని ఓడరేవుల్లో నిలిచాయి. గిడ్డంగుల్లో భారీ నిల్వలు పేరుకుపోతున్నాయి. ఈ సమస్య కేవలం ఇరాన్‌కే పరిమితం కాదు; ఇరాక్, బహ్రెయిన్, కువైట్, ఖతర్ వంటి గల్ఫ్ దేశాల మార్కెట్లు కూడా ప్రభావితమయ్యాయి.ధరల్లో క్షీణత స్పష్టంగా కనిపిస్తోంది. ఫిబ్రవరిలో బలమైన డిమాండ్ కారణంగా బాస్మతి ధరలు 5 10 శాతం పెరిగాయి, కానీ యుద్ధం ప్రారంభమైన తర్వాత మార్కెట్ క్షీణించింది. గత నాలుగు రోజుల్లోనే అంతర్జాతీయ మార్కెట్లో ధరలు దాదాపు 10 శాతం పడిపోయాయని వ్యాపారులు చెబుతున్నారు. దేశీయ మార్కెట్లో కూడా 5 6 శాతం వరకు ధరలు తగ్గాయి. యుద్ధ పరిస్థితులతో పాటు అమెరికా ఆంక్షల ముప్పు కూడా ఇరానియన్ కొనుగోలుదారుల నుండి చెల్లింపులు స్వీకరించడంలో అనిశ్చితిని పెంచింది. వాణిజ్య నౌకలకు బీమా కవరేజ్ పొందడం కష్టమవడంతో సరుకు రవాణా నిలిచిపోయింది.గల్ఫ్ మార్కెట్ భారత బాస్మతి బియ్యానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాంతం. భారత బాస్మతి ప్రధానంగా పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో పండుతుంది. దేశం మొత్తం బాస్మతి ఎగుమతుల్లో దాదాపు 70 శాతం గల్ఫ్ దేశాలకు వెళ్తుంది, అందులో ఇరాన్ ఒక్కటే సుమారు 25 శాతం వాటా కలిగి ఉంది. 2024–25లో భారత్ ఇరాన్‌కు సుమారు ₹6,374 కోట్లు విలువైన బాస్మతి బియ్యం ఎగుమతి చేసింది. ఈ ప్రధాన మార్కెట్ అకస్మాత్తుగా మూసుకుపోవడం వల్ల రైతుల ఆదాయంపై, ఎగుమతిదారుల లాభాలపై, దేశ వ్యవసాయ వాణిజ్య సమతుల్యతపై గణనీయమైన ప్రభావం పడే అవకాశం ఉంది. పరిస్థితి త్వరగా సాధారణ స్థితికి రాకపోతే, బాస్మతి రంగం దీర్ఘకాలిక సవాళ్లను ఎదుర్కొనాల్సి రావచ్చు.

## భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**హైదరాబాద్** అమెరికా మరియు ఇరాన్ మధ్య నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుతాయన్న వార్తలతో దేశీయ స్టాక్ మార్కెట్ ఒక్కసారిగా పరుగులు తీశాయి. ఇరాన్ తన అణు కార్యక్రమంపై మెత్తబడటం ఇన్వెస్టర్లలో కొత్త ఆశలను చిగురింపజేసింది. దీని ప్రభావంతో దలాల్ స్ట్రీట్‌లో కొనుగోళ్ల జోరు పెరిగి, సూచీలు భారీ లాభాలను నమోదు చేశాయి. అంతర్జాతీయంగా నెలకొన్న సానుకూల పరిస్థితులు మన మార్కెట్లకు భారీ ఊరటనిచ్చాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.గురువారం ట్రేడింగ్‌లో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ ఏకంగా 900 పాయింట్లు లాభపడి 80,000 మార్కును అధిగమించింది. అదే సమయంలో నిఫ్టీ కూడా 285 పాయింట్లు ఎగబాకి 24,765 వద్ద స్థిరపడింది. ప్రధానంగా మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, నిర్మాణ రంగ షేర్లు అద్భుతమైన పనితీరును కనబరిచాయి. అదానీ పోర్ట్స్ మరియు ఎల్అండ్‌టీ వంటి దిగ్గజ సంస్థల షేర్లు ఈరోజు టాప్ గెయినర్లుగా నిలిచి మార్కెట్‌ను ముందుకు నడిపించాయి.మార్కెట్లో భయాందోళనలను సూచించే ఇండియా విక్స్ ఏకంగా 16 శాతం తగ్గడం విశేషం. ఇది మార్కెట్ స్థిరత్వాన్ని మరియు ఇన్వెస్టర్ల నమ్మకాన్ని తెలియజేస్తోంది. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, నిఫ్టీ 25,200 స్థాయిని దాటితే మాత్రమే దీన్ని పూర్తి మార్కెట్ రికవరీగా భావించవచ్చని సూచిస్తున్నారు. ప్రస్తుతానికి 24,600 పాయింట్ల వద్ద నిఫ్టీకి బలమైన మద్దతు లభించే అవకాశం ఉంది. మిడ్ క్యాప్ మరియు స్మాల్ క్యాప్ షేర్లు కూడా ఈ లాభాల్లో చురుగ్గా పాల్గొన్నాయి.

## ఏసీ వాడినా కరెంట్ బిల్లు తక్కువ రావడానికి సూచనలు



**హైదరాబాద్** వేసవికాలంలో ఎండలు తీవ్రంగా ఉండటంతో చాలామంది కుటుంబాలు ఏసీపై ఆధారపడుతున్నాయి. అయితే, ఏసీ వాడితే కరెంట్ బిల్లు భారీగా వస్తుందని చాలామందికి భయం ఉంటుంది. కొన్ని సాధారణ జాగ్రత్తలు పాటిస్తే, ఏసీ వాడుతూ కూడా విద్యుత్ బిల్లును గణనీయంగా తగ్గించుకోవచ్చు. ఏసీ టెంపరేచర్‌ను 24□26లీజ మధ్య సెట్ చేయడం అత్యంత కీలకం. 18 లేదా 20లీజకి తగ్గించడం ద్వారా కంప్రెసర్ ఎక్కువ సమయం పనిచేస్తుంది, ఫలితంగా విద్యుత్ వినియోగం పెరుగుతుంది. ప్రతి 1లీజ తగ్గించడంలో కరెంట్ బిల్ 5□7 శాతం పెరగే అవకాశం ఉంది.ఏసీ ఫిల్టర్లను నెలకు కనీసం ఒకసారి శుభ్రం చేయడం అవసరం. దుమ్ము ఫిల్టర్‌ను కప్పేస్తే గాలి ప్రవాహం తగ్గి యంత్రం ఎక్కువ శ్రమ పడుతుంది, దాంతో విద్యుత్ వినియోగం పెరుగుతుంది. సీజన్ ప్రారంభానికి ముందే ఏసీ సర్వీసింగ్ చేయడం కూడా మంచిది. గదిలోని కిటికీలు, తలుపులు బాగా మూసి ఉంచడం, బయట వేడి గాలి లోపలికి రాకుండా సీలింగ్ చేయడం వల్ల కూలింగ్ త్వరగా జరుగుతుంది. కర్టెన్లు లేదా బ్లైండ్లు ఉపయోగించడం ద్వారా సూర్యకిరణాల వేడి తగ్గిస్తుంది.ఏసీతో పాటు సీలింగ్ ఫ్యాన్ తక్కువ వేగంతో ఆన్‌లో ఉంచితే గాలి సమానంగా పాకి గది త్వరగా చల్లబడుతుంది. దీని వల్ల టెంపరేచర్‌ను ఎక్కువగా తగ్గించాల్సిన అవసరం లేదు. ఇన్వర్టర్ ఏసీలు, సాధారణ ఏసీలతో పోలిస్తే, 30□40 శాతం వరకు విద్యుత్ ఆదా చేస్తాయి. కొత్తగా కొనుగోలు చేసేవారు 5-స్టార్ రేటింగ్ ఉన్న మోడళ్లు ఎంపిక చేయడం మంచిది. సరైన వినియోగ అలవాట్లు మరియు సమయానికి నిర్వహణ ఉంటే, ఏసీ వాడినా కరెంట్ బిల్లు నియంత్రణలో ఉంచవచ్చు.

## యూట్యూబ్‌లో 'రై రై రా రా' సాంగ్ నంబర్ 1లో ట్రెండింగ్




**హైదరాబాద్** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మరియు డైరెక్టర్ బుచ్చిబాబు సన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ చిత్రం 'పెద్ది' ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. ఈ చిత్రం విడుదలకు ముమ్మాటికీ సిద్ధమవుతున్న నేపథ్యంలో, ఇటీవల రిలీజ్ చేసిన రెండో సాంగ్ 'రై రై రా రా' యూట్యూబ్‌లో నంబర్ 1 స్థానంలో ట్రెండింగ్ అవుతూ సోషల్ మీడియా వేదికపై హల్‌చల్ సృష్టించింది. ఈ మాస్ అంథెమ్‌ను ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరపరిచారు. విడుదలైన కొద్ది గంటల్లోనే మిలియన్ల వ్యూస్ సొంతం చేసుకున్న ఈ పాటలో రామ్ చరణ్ తనదైన శైలిలో డ్యాన్స్ మూమెంట్స్‌తో ప్రేక్షకులను అలరించారు. అలాగే, హీరోయిన్ జాన్వీ కపూర్ తన గ్లామర్ మరియు ప్రత్యేక ఆకర్షణతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ చిత్రం పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతోంది. రామ్ చరణ్ ఊర మాస్ లుక్‌లో కనిపిస్తుండగా, కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ, దివ్యేందు శర్మ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలను పోషిస్తున్నారు. వృద్ధి సినిమాస్, మైత్రి మూవీ మేకర్స్, మరియు సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 30, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రస్తుతానికి షూటింగ్ తుది దశలో ఉంది. రామ్ చరణ్ తన పార్ట్ డబ్బింగ్‌ను ఇప్పటికే ప్రారంభించారు. సోషల్ మీడియా మరియు యూట్యూబ్‌లో సాంగ్ విజయం చూస్తే, సినిమా రీస్పాన్స్ కూడా భారీగా ఉండనుంది అని భావిస్తున్నారు. 'పెద్ది' సినిమా, రామ్ చరణ్ మాస్ పెర్ఫార్మెన్స్, జాన్వీ కపూర్ గ్లామర్, ఏఆర్ రెహమాన్ సంగీతం కలసి అభిమానులను తెప్పించేలా ప్రస్తుత ట్రెండ్స్‌ను దఉలుచుకుంటోంది. సినిమా విడుదలకు ముందు ఈ సాంగ్ ట్రెండింగ్ యూట్యూబ్‌లో ఇప్పటికే విజయం సాధించడం, ప్రేక్షకుల అంచనాలను మరింత పెంచుతోంది.

## లీడర్ టీజర్‌కు స్పందన



**హైదరాబాద్** ప్రముఖ వ్యాపారవేత్త అరుళ్ శరవణన్ కథానాయకుడిగా పరిచయమైన చిత్రం ది లెజెండ్‌తో ఆయనకు మంచి గుర్తింపు లభించింది. ఆ తరువాత ఇప్పుడు యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతున్న లీడర్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే విడుదలైన శీర్షిక దర్శనం ప్రేక్షకులను ఆకట్టుకోగా, తాజాగా విడుదల చేసిన టీజర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. పేరుకు లీడర్ అయినప్పటికీ ఇది రాజకీయ నేపథ్య కథ కాదని టీజర్ ద్వారా స్పష్టమవుతోంది. తండ్రి–కూతుళ్ల మధ్య ఉన్న బలమైన అనుబంధం, కుటుంబ భావోద్వేగాలు ఈ చిత్రానికి ప్రధానాంశాలుగా కనిపిస్తున్నాయి. ప్రారంభంలోనే కథానాయకుడు తన కూతురి కోసం ఎంతవరకైనా పోరాడతానని చెప్పే సంభాషణ ఆకట్టుకుంటుంది. ప్రపంచాన్ని ఎదిరించాల్సి వచ్చినా వెనుకాడనని చెప్పే భావోద్వేగ క్షణంతో టీజర్ మొదలై, తరువాత ఉత్కంఠభరిత యాక్షన్ దృశ్యాలతో సాగుతుంది. కూతురికి ఎదురైన సమస్యల కారణంగా ఒక తండ్రి పడే ఆవేదన, కుటుంబాన్ని రక్షించేందుకు అతడు చేసే పోరాటం, ఆ క్రమంలో జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి వంటి అంశాలను టీజర్‌లో చూపించారు. జైలులో ఉన్నప్పటికీ కూతురి జ్ఞాపకాలతో బాధపడే తండ్రి పాత్ర కథలో భావోద్వేగాన్ని మరింతగా పెంచుతోంది. కుటుంబానికి జరిగిన అన్యాయానికి కథానాయకుడు ఎలా ప్రతీకారం తీర్చుకుంటాడనే ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాలంటే చిత్రం చూడాల్సిందేననే ఆసక్తిని టీజర్ కలిగిస్తోంది. ఈ చిత్రానికి ఆర్ ఎస్ దురై సెంథిల్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. కథానాయకుడిగా అరుళ్ శరవణన్ నటిస్తుండగా, కథానాయికగా పాయల్ రాజ్‌పుత్ కనిపించనున్నారు. ముఖ్య పాత్రల్లో శ్యామ్, ఆండ్రియా జెరెమియా, సంతోష్ ప్రతాప్, లాల్, ప్రభాకర్, అమృత అయ్యర్, గణేష్ తదితరులు నటిస్తున్నారు. భారీ వ్యయంతో లెజెండ్ శరవణ దుకాణాల నిర్మాణ సంస్థ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సంగీతాన్ని జిబ్రాన్ అందిస్తున్నారు. ఛాయాగ్రహణ బాధ్యతలను ఎస్ వెంకటేష్ నిర్వహిస్తుండగా, కూర్పు పనులను ప్రదీప్ ఈ రాఘవ్ చేపట్టారు. యాక్షన్ దృశ్యాలకు మహేశ్ మాథ్యూ రూపకల్పన చేస్తున్నారు. మొత్తంగా యాక్షన్, ఉత్కంఠ, భావోద్వేగాల మేళవింపుగా లీడర్ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశముందని టీజర్ స్పష్టంగా తెలియజేస్తోంది.

## ఇంగ్లండ్‌పై థ్రిల్లింగ్ విక్టరీ

## ఫైనల్‌కి దూసుకెళ్లిన భారత్



**హైదరాబాద్ , 5 మార్చి:** టీ20 వరల్డ్ కప్ లో భారత్ ఫైనల్ కి దూసుకెళ్లింది. సెమీస్ లో ఇంగ్లండ్ పై గెలుపొందింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్ లో భారత్ 7 పరుగుల తేడాతో విక్టరీ కొట్టింది. మార్చి 8న ఫైనల్లో న్యూజిలాండ్ తో భారత్ తలపడనుంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ భారీ స్కోర్ బాదింది. 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసింది. ఇంగ్లండ్ ముందు 254 పరుగుల టార్గెట్ ఉంచింది. కళ్ల ముందు కొండంత లక్ష్యం ఉన్నా.. ఇంగ్లండ్ బ్యాటర్లు బెదరలేదు. దూకుడుగా ఆడారు. మరీ ముఖ్యంగా జాకబ్ బెతెల్ విధ్వంసకర బ్యాటింగ్ చేశాడు. పరుగుల వరద పారించాడు. ధాటిగా ఆడుతూ ఇంగ్లండ్ స్కోర్ బోర్డ్ ను పరుగులు పెట్టించాడు. భారత్ ను బాగా భయపెట్టాడు. 45 బంతుల్లోనే సెంచరీ బాదిన జాకబ్.. ఇంగ్లండ్ ను విజయం అంచుల వరకు తీసుకెళ్లాడు. చివరలో వికెట్లు పడటంతో, బెతెల్ రనౌట్ కావడంతో ఇంగ్లండ్ ఓటమి ఖాయమైపోయింది. భారత బౌలర్లలో హార్దిక్ పాండ్యా రెండు వికెట్లు తీశాడు. అర్ష్ దీప్ సింగ్, బుమ్రా, వరుణ్, అక్షర్ పటేల్ తలో వికెట్ పడగొట్టారు. మరీ ముఖ్యంగా బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. తక్కువ పరుగులు ఇచ్చి (4 ఓవర్లు 33 పరుగులు 1 వికెట్) ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేయగలిగాడు. అంతర్జాతీయ ఇరవై ఓవర్ల ప్రపంచకప్ రెండో సెమీఫైనల్లో ఇంగ్లాండ్ జట్టుపై భారత్ అద్భుత విజయాన్ని నమోదు చేసి ఫైనల్‌కు అర్హత సాధించింది. ముంబైలోని వాంఖడే మైదానంలో జరిగిన ఈ ఉత్కంఠభరిత పోరులో చివరి వరకూ విజయం దోబూచులాడినా, ఒత్తిడిని జయించిన భారత జట్టు గెలుపు గడించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత ఇరవై ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 253 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. లక్ష్యఛేదనకు దిగిన ఇంగ్లాండ్ జట్టు పోరాడినా, భారత బౌలర్లు కీలక సమయంలో మెరుగైన ప్రదర్శన చేయడంతో ఆ జట్టు విజయానికి చేరువ కాలేకపోయింది. ఈ విజయంతో భారత్ ఇప్పుడు ఫైనల్లో న్యూజిలాండ్ జట్టుతో తలపడేందుకు సిద్ధమైంది. భారత బ్యాటింగ్‌లో సంజు శాంసన్ మెరుపులు మెరిపించాడు. అతడు 89 పరుగులతో జట్టుకు బలమైన పునాది వేశాడు. శివమ్ దూబే 43 పరుగులతో కీలక భాగస్వామ్యం అందించాడు. ఇషాన్ కిషన్ 39 పరుగులు చేయగా, హార్దిక్ పాండ్యా 27 పరుగులు, తిలక్ వర్మ 21 పరుగులు జోడించారు. మధ్య ఓవర్లలో వేగంగా పరుగులు సాధించడం, చివరి ఓవర్లలో దూకుడుగా ఆడటం భారత జట్టుకు భారీ స్కోరు సాధించడంలో సహాయపడ్డాయి. ఇంగ్లాండ్ తరఫున విల్ జాక్స్ మరియు ఆదిల్ రషీద్ తలా రెండు వికెట్లు పడగొట్టగా, జోఫ్రా ఆర్చర్ ఒక వికెట్ సాధించాడు. ఇద్దరు భారత బ్యాట్స్‌మెన్ రనౌట్ కావడం గమనార్హం. ఇరవై ఓవర్ల ప్రపంచకప్ చరిత్రలో భారత్ నమోదు చేసిన రెండో అత్యధిక స్కోరు ఇదే కావడం విశేషం. ఈ టోర్నమెంట్‌లోనే జింబాబ్వేపై భారత్ సాధించిన 256 పరుగులే ఇప్పటివరకు అత్యధికంగా నిలిచాయి. మొత్తం ప్రపంచకప్ చరిత్రను పరిశీలిస్తే, 2007లో కెన్యాపై శ్రీలంక జట్టు చేసిన 260 పరుగులు ఇప్పటికీ అత్యధిక స్కోరుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారత జట్టు ప్రదర్శన విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. లక్ష్యఛేదనలో ఇంగ్లాండ్ జట్టు ఆరంభంలోనే దూకుడుగా ఆడుతూ మ్యాచ్‌ను ఆసక్తికరంగా మార్చింది. అయితే కీలక సమయంలో భారత బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేసి పరుగుల ప్రవాహాన్ని అడ్డుకున్నారు. ఫీల్డింగ్‌లోనూ భారత ఆటగాళ్లు చురుకుదనాన్ని ప్రదర్శించి కీలక క్యాచ్‌లు పట్టడం, రనౌట్ అవకాశాలను వినియోగించుకోవడం ద్వారా మ్యాచ్‌ను తమ వైపుకు తిప్పుకున్నారు. చివరి ఓవర్లలో ఒత్తిడిని తట్టుకుని విజయాన్ని ఖాయం చేయడం జట్టు సమష్టి కృషికి నిదర్శనంగా నిలిచింది. ఈ విజయంతో భారత జట్టు అభిమానుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఫైనల్‌లో న్యూజిలాండ్‌తో తలపడనున్న భారత్ అదే జోరును కొనసాగించాలని సంకల్పంతో ఉంది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ మూడు విభాగాల్లో సమతూక ప్రదర్శన కనబరిస్తే కప్ సాధించడం సాధ్యమేనన్న నమ్మకంతో జట్టు ముందుకు సాగుతోంది.

## మా ఓటమికి వారి బ్యాటింగే కారణం



హైదరాబాద్, 5 మార్చి :దుబాయ్: ఇరవై ఓవర్ల ప్రపంచకప్ అర్ధ తుదిపోటీలో దక్షిణాఫ్రికా జట్టుకు న్యూజిలాండ్ చేతిలో ఎదురైన ఘోర పరాజయంపై ఆ జట్టు నాయకుడు ఎయిడెన్ మార్క్‌రమ్ స్పందించాడు. తమ ఓటమికి ప్రత్యర్థి జట్టు ఆరంభ బ్యాటర్ల దూకుడు ఆటే ప్రధాన కారణమని స్పష్టంగా అంగీకరించాడు. ఫిన్ అలెన్, టిమ్ సీఫర్ట్ ఇద్దరూ ఆరంభం నుంచే దాడి శైలిలో ఆడి మ్యాచ్‌ను పూర్తిగా తమ వైపుకు తిప్పుకున్నారని పేర్కొన్నాడు. వారి ఇన్నింగ్స్‌ల కారణంగా తాము బౌలింగ్‌లో ప్రణాళికలు అమలు చేయలేకపోయామని, మ్యాచ్ క్రమంగా చేతుల్లో నుంచి జారిపోయిందని వివరించాడు. ఈ పోటీలో ముందుగా బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి నూట అరవై తొమ్మిది పరుగులు చేసింది. మైదానం పరిస్థితులు బౌలర్లకు అనుకూలంగా ఉండటంతో పరుగులు సాధించడం సులభం కాలేదని మార్క్‌రమ్ తెలిపారు. అయినప్పటికీ ఆ స్కోరు పోటీగా నిలుస్తుందని భావించామని చెప్పారు. కానీ లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించింది. ఫిన్ అలెన్ కేవలం ముప్పై మూడు బంతుల్లోనే శతకాన్ని నమోదు చేసి మ్యాచ్ దిశను మార్చేశాడు. టిమ్ సీఫర్ట్ కూడా వేగంగా పరుగులు జోడించడంతో తొలి వికెట్‌కు భారీ భాగస్వామ్యం నమోదైంది. మ్యాచ్ అనంతరం మార్క్‌రమ్ మాట్లాడుతూ ఇరవై ఓవర్ల ఆటలో ప్రారంభ ఓవర్లు ఎంత కీలకమో మరోసారి స్పష్టమైందని పేర్కొన్నాడు. ఆ దశలో వికెట్లు పడగొట్టలేకపోవడం తమకు భారీ నష్టమైందని అన్నాడు. ఈ ఓటమి జట్టుకు తీవ్ర నిరాశ కలిగించినప్పటికీ, దీనినుంచి పాఠాలు నేర్చుకుని భవిష్యత్తులో మరింత బలంగా తిరిగి వస్తామని నమ్మకం వ్యక్తం చేశాడు. ఈ పరాజయం దక్షిణాఫ్రికా జట్టుకు మరోసారి అర్ధ తుదిదశలోనే నిరాశ మిగిల్చింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com